ప్రజా తపన
prajathapana.com
News that matters



సత్యం, పవిత్రత,నిస్వార్థం, భూనభోంతరాల్లోని ఏ శక్తీ ఈ సుగుణములతోజాజ్వల్యమానం గా ప్రకాశించే వారి నీడనైనా తాకలేదు. విశ్వమంతా ఒక్కటై ఎదిరించినా వారు ప్రతిఘటించగలరు.

- స్వామి వివేకానంద

సంపుటి :01 సంచిక: 171 శుక్రవారం 18 జులై 2023 మిరియాల. మంజునాథ ఆధ్వర్యంలో పేజీలు :08 ధర :05/-



## సీబీఐకి అనంతబాబు కేసు

రాజమండ్రి, ఆగస్టు 17:

వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు కేసులో హైకోర్టు తీర్పు రిజర్వ్ చేసింది. ఈ కేసులో పోలీసుల దర్యాప్తు సరిగాలేదని, సీబీఐకి అప్పగించాలని బాధితుడి తల్లిదండ్రులు కోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్ పై కోర్టులో వాదనలు ముగిశాయి వైసీపీ ఎమ్మెల్సీ అనంత బాబు కేసులో ఏపీ హైకోర్టు తీర్పు రిజర్వ్ చేసింది. ఎమ్మెల్సీ అనంత బాబు తన మాజీ డ్రైవర్ ను హత్య చేసి ఇంటి వద్ద పడేసి వెళ్లిపోయాడు. ఈ ఘటన అప్పట్లో సంచలనం అయింది. ప్రజాసంఘాలు, ప్రతిపక్షాల ఆందోళనతో పోలీసులు అనంతబాబును అరెస్ట్ చేశారు. డ్రైవర్ సుబ్రహ్మణ్యం తల్లిదండ్రులు ఈ కేసును సీబీఐకి అప్పగించాలని హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసులో ఇరు వర్గాల వాదనలు విన్న కోర్టు తీర్పు రిజర్వ్ చేసింది. ఎమ్మెల్సీ అనంత బాబు తరుపున ప్రభుత్వం తరపు న్యాయవాది వాదనలు వినిపించగా, హైకోర్టు పలు ప్రశ్నలను సంధించింది. ఈ కేసులో ఎమ్మెల్సీ అనంతబాబు భార్యను ఎందుకు నిందితురాలిగా చేర్చలేదని కోర్టు ప్రశ్నించింది. సీసీ విజువల్స్ లో ఉన్న వారిని

02

## గుండెపోటులపై సర్కార్ అలెర్ట్

### 29 నుంచి ఫ్రీగా 40 వేల రూపాయిల ఇంజెక్షన్



విజయవాడ, ఆగస్టు 17:

గుండె సంబంధిత వ్యాధుల కారణంగా పెరుగుతున్న మరణాల రేటును తగ్గించేందుకు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రజారోగ్యంపై ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. గుండెపోటు వచ్చిన వారికి అత్యంత కీలకమైన మొదటి గంటలోనే అత్యవసర ప్రాథమిక చికిత్స అందించడం ద్వారా ప్రాణాలు నిలబెట్టే స్టెమీ ప్రాజెక్టుకు వైద్య ఆరోగ్యశాఖ శ్రీకారం చుట్టింది..గోల్డెన్ అవర్‌లో ప్రాణాలు కాపాడేందుకు 40వేల రూపాయల విలువ చేసే ఇంజక్షన్ ఉచితంగా అందించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.మారుతున్న జీవన ప్రమాణాలు చిన్న వయసులోనే గుండెపోటుకు కారణం అవుతున్నాయి. అయితే గుండెపోటు సంభవించిన తొలి గంటలోపు (దీన్నే గోల్డెన్ అవర్ అంటారు) సరైన అత్యవసర ప్రాథమిక చికిత్సను అందించడం ద్వారా మనిషి ప్రాణాలు నిలబెట్టేందుకు అత్యధిక అవకాశాలున్నాయని అనేక సర్వేల్లో వెల్లడయ్యింది. అనారోగ్యానికి గురైన వెంటనే గుండెపోటు లక్షణాలు కనిపిస్తే వెంటనే దాన్ని గుర్తించడం అత్యంత కీలకమయిన అంశం. గుర్తించిన వెంటనే సమీపంలోని ఆసుపత్రికి సకాలంలో చేర్చడం, ఇంజక్షన్ ద్వారా ప్రాణాపాయాన్ని తప్పించడం, ప్రాథమికంగా జరిగే ప్రక్రియ. ఆ తరువాత చికిత్స కోసం మెరుగయిన సదుపాయాలు కలిగిన ఆసుపత్రికి మనిషిని తరలించి, ఇసీజీ వంటి పరీక్షల ద్వారా పరిస్థితిని అంచనావేసి, అవసరమైన శస్త్ర చికిత్సను చేయడం వంటి ఘట్టాలు వరుసగా జరిగేవి. ఈ తరహా వ్యవస్థను ఏర్పాటు చేయడం ద్వారా మాత్రమే గుండెపోటు కారణంగా జరిగే మరణాలను కట్టడి చేసే పరిస్థితులు ఉన్నాయి. ఇందు కోసమే ఐసీఎంఆర్ (ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్) సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం స్టెమీ కార్యక్రమాన్ని పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించినట్లు ప్రభుత్వ వర్గాలు ప్రకటించాయి. అసంక్రమిక వ్యాధుల్లో (నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్, ఎన్‌సీడీ) గుండె సంబంధిత సమస్యల వల్లే ఎక్కువగా మరణాలు సంభవిస్తున్నాయని సర్వేలు వెల్లడిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ లో ఎన్.సీ.డీల్లో గుండెపోటు వల్ల జరుగుతున్న మరణాలు 32% ఉన్నట్టు తెలుస్తోంది. రాష్ట్రంలో సుమారు 38 లక్షల మంది ప్రజలు గుండె జబ్బులతో బాధపడుతున్నారనేది ఒక అంచనా. గుండెపోటుకు గురై మరణించేవారి సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో కార్డియాలజీ, కార్డియోవాస్క్యులర్ సేవలను మరింతగా విస్తృతం చేసి, ప్రజలకు చేరువ చేయాలని ముఖ్యమంత్రి గతంలోనే ఆదేశాలు జారీ చేశారు. దీంట్లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మెడికల్ కాలేజీలు, పీహెచ్‌సీలు, జిల్లా ఆసుపత్రుల్లో హృద్రోగ చికిత్సలకు అందుబాటులోకి తెచ్చేందుకు అవసరమైన

02

## పవన్ కు వినతుల వెల్లువ



విశాఖపట్టణం, ఆగస్టు 17

పవన్ కల్యాణ్ జనవాణికి బాధితులు తమ గోడును చెప్పుకునేందుకు తరలి వచ్చారు. విశాఖ జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితుల వద్ద నుండి పవన్ కల్యాణ్ వివరాలు తెలుసుకున్నారు. వారికి న్యాయం చేసేందుకు ప్రయత్నిస్తామని భరోసా ఇచ్చారు. జనసేన పార్టీ మాకు న్యాయం చేస్తుంది అని నమ్మకంతో వచ్చాము అని పలు ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు చెప్పారు. అరకు నుంచి కూడా పలువురు వచ్చి తమ భూముల్ని వైసీపీ ఎమ్మెల్సీ కుంభా రవిబాబు ఎలా దోచుకున్నారో వివరించారు. అధికార పార్టీ ఎమ్మెల్సీ కుంభా రవి బాబు దొంగ డాక్యుమెంట్స్ చూపించి 200 ఎకరాలు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని ఆరోపించారు. ప్రభుత్వ అధికారులు కూడా చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నరని బాధితులు పవన్ దృష్టికి తీసుకెళ్లారు. గిరిజన కుటుంబాలను తక్కువగా చూపి ఇలాంటి అక్రమాలు చేస్తున్నారని వారు పవన్ దృష్టికి తీసుకెళ్లారు. అనకాపల్లి జిల్లాలో బాలిక కిడ్నాప్‌పై కుటుంబ సభ్యులు జనవాణిలో ఫిర్యాదు చేవారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ బాలిక వివరాలు కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. 18 ఏళ్ల లోపు అమ్మాయిలు ఎక్కువగా కిడ్నాప్‌నకు గురవతున్నారని జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మైనర్ బాలికలే ఎక్కువగా మిస్ అవుతున్నారన్నారు. ఫిర్యాదులు చేస్తే... విత్ డ్రా చేసుకోమని ఒత్తిడి చేస్తున్నారని

02

## గంగవరం పోర్టు వద్ద ఉద్రిక్తత

విశాఖపట్టణం, ఆగస్టు 17



విశాఖలోని అదాని గంగవరం పోర్టు దగ్గర హై టెన్షన్ వాతావరణం కనిపించింది. గంగవరం పోర్టు వద్ద కార్మికులు చేపట్టిన పోర్టు బంద్ ఉద్రిక్తతకు దారి తీసింది. కార్మికులు, పోలీసులకు మధ్య జరిగిన తోపులాటలో పలువురికి గాయాలయ్యాయి. తమ డిమాండ్లను నెరవేర్చాలంటూ కార్మిక సంఘం నేతలు పోర్టు ముట్టడికి పిలుపునిచ్చారు. ఈ క్రమంలో పోర్టువైపునకు ఎవరూ రాకుండా పోలీసులు భారీగా మోహరించారు. పోర్టు ప్రధాన ద్వారానికి 100 మీటర్ల దూరంలోని అదనపు గేటు వద్ద ఆందోళనకారులను అడ్డుకునేందుకు యత్నించారు. గేటుకు ఇరువైపులా భారీ ఇనుప కంచె ఏర్పాటు చేశారు.అప్పటికే పోర్టు ప్రధాన ద్వారం వద్దకు కార్మికులు, కార్మిక సంఘం నేతలు భారీగా చేరుకున్నారు. పోలీసులు కార్మికుల్ని అడ్డుకోవడంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది. కార్మికులకు పోలీసులకి మధ్య హై టెన్షన్ వాతావరణం నెలకొంది. ఈ క్రమంలో తోపులాట జరిగి పది మంది పోలీసులకు గాయాలయ్యాయి. పలువురు కార్మికులకు కూడా గాయాలయ్యాయి. పలువురు మహిళలు సొమ్మసిల్లి పడిపోయారు. గాజువాక సీఐ కాలికి ముల్ల కంచె దిగగా.. ఇద్దరు కానిస్టేబుళ్లకు తలకి తీవ్ర గాయాలయ్యాయి. పోర్టు వద్ద బ్యారికేడ్లు పెట్టి మరీ పోలీసులు అదుపు చేశారు. పోర్టులో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం రూ.36వేలు చెల్లించాలని, తొలగించిన వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్

02

## స్పేస్ క్రాఫ్ట్ నుంచి విడిపోయిన చంద్రయాన్

### ఇస్రో కొత్త చరిత్ర... కీలకం కానున్న ఆరు రోజులు




నెల్లూరు,

ఇస్రో చంద్రయాన్-3 ల్యాండర్‌ను ప్రొపల్షన్ మాడ్యూల్ నుండి విజయవంతంగా వేరు చేసింది. అంటే ల్యాండర్ ఒంటరిగా చంద్రుడి వైపు ముందుకు సాగుతోంది. ఇస్రో ప్రకారం, రాబోయే 6 రోజులు ల్యాండింగ్‌కు చాలా ముఖ్యమైనవి ఎందుకంటే ఇక్కడ ల్యాండర్ చాలా ముఖ్యమైన దశలను చాలా వేగంతో దాటాలి. ఇది కాకుండా ప్రొపల్షన్ మాడ్యూల్ ఈ అక్షంపై నిరంతరం తిరుగుతుంది. రాబోయే సంవత్సరాల్లో భూమికి సంబంధించిన అనేక ముఖ్యమైన సమాచారాన్ని అందిస్తూనే ఉంటుందని ఇస్రో తెలిపింది. ఈ పేలోడ్ రాబోయే సంవత్సరాల్లో భూమి వాతావరణం యొక్క స్పెక్ట్రోస్కోపిక్ అధ్యయనాల కోసం సమాచారాన్ని పంపుతుంది.భూమిపై మేఘాల ఏర్పాటు, వాటి దిశ గురించి కచ్చితమైన సమాచారం ఇస్తుంది. అంతరిక్షంలో జరిగే ఇతర కార్యకలాపాల గురించి ముఖ్యమైన సమాచారాన్ని అందిస్తూ ఉంటుంది. ఇస్రో ప్రకారం, ప్రొపల్షన్ మాడ్యూల్ నుండి విడిపోయిన తర్వాత ల్యాండర్ చంద్రుని వైపు వెళ్లడానికి 90 డిగ్రీల మలుపు తీసుకోవాలి. ఇది చాలా ముఖ్యం ఎందుకంటే ఈ సమయంలో దాని వేగం చాలా ఎక్కువగా ఉంటుంది. మలుపు తీసుకున్న తర్వాత కూడా సవాళ్లు ఇక్కడితో

02

## సెంట్రల్ 'వర్సిటీలో సెప్టెంబర్ 21న గురజాడ జాతీయ సదస్సు

తెలుగుశాఖ, మానవీయశాస్త్రాల విభాగం, హైదరాబాదు విశ్వవిద్యాలయం & గురజాడ ఫౌండేషన్, అమెరికా వారి సంయుక్త నిర్వహణలోమహాకవి గురజాడ అప్పారావు గారి జీవితం, రచనలపై 21, సెప్టెంబర్ 2023 వతేదీన జాతీయ సదస్సు నిర్వహిస్తున్నారు.

మహాకవి గురజాడ అప్పారావుగారి జీవితం, రచనలపై లోతైన పరిశోధన పత్రాలను ఆహ్వానిస్తున్నారు.

ఈ సదస్సు హైబ్రిడ్ మోడ్ లో జరుగుతుందని నిర్వాహకులు తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు, ఆచార్య కొవ్వలి గోపాలకృష్ణ, ఆచార్య పమ్మి పవన్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సులో యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ వైస్ ఛాన్సలర్ ఆచార్య బి.జె.రావు, ప్రో-వైస్ ఛాన్సలర్ ఆచార్య ఆర్.ఎస్.సర్రాజు, ఢిల్లీ విశ్వవిద్యాలయం ఆచార్యులు ఏల్చూరి మురళీధరరావు, కేంద్ర సాహిత్య అకాడమీ తెలుగు విభాగం కన్వీనర్ ఆచార్య సి.మృణాళిని, డీన్, స్కూల్ ఆఫ్ హ్యూమానిటిస్ డీన్ ఆచార్య వి.కృష్ణ తదితరులు అతిథులుగా పాల్గొంటారని నిర్వాహకులు వెల్లడించారు.

ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు,
ఆచార్య కొవ్వలి గోపాలకృష్ణ, ఆచార్య పమ్మి పవన్ కుమార్
హైదరాబాద్‌జి

సదస్సు కి సంబంధించిన మరిన్ని వివరాలకుసంప్రదించాల్సిన ఫోన్: 9182685231 ఈమెయిల్: darlash@uohyd.ac.in

## గుండెపోటులపై సర్కార్ అలెర్ట్

(మొదటిపేజీ తరువాయి)

చర్యలను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది.గుండెపోటు సంభవించిన తొలి 40 నిమిషాల సమయం ఎంతో కీలకమని వైద్యులు చెబుతున్నారు. ఆ సమయాన్ని సద్వినియోగం చేస్తూ మనిషికి అవసరమైన చికిత్స అందించి ప్రాణాపాయం నుంచి కాపాడటమే ూఇఓఎ ముఖ్యోద్దేశ్యంగా సర్కార్ చెబుతుంది. ముందుగా గ్రామస్థాయిలో వైద్య సిబ్బందికి శిక్షణ అందించడం, సమీపంలో ఉన్న ఖఉఊఅలలో ఇనీషియల్ ట్రీట్మెంట్ అందుబాటులో ఉంచడం, గోల్డెన్ అవర్ లో ఇవ్వాల్సిన ఇంజెక్షన్ ను ఉచితంగా రోగికి అందించడం, తరువాత 100కి.మీల పరిధిలో క్యాథ్ లాబ్స్ ఉన్న డిస్ట్రిక్ట్ హబ్ హాస్పటల్ కు తరలించి అవసరమైన పరీక్షలు, శస్త్ర చికిత్స నిర్వహించడం, ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తారు. ఇప్పటికే గ్రామ స్థాయిలో సిబ్బంది, వైద్యులకు శిక్షణా కార్యక్రమాలు పూర్తి చేసిన వైద్య ఆరోగ్య శాఖ, ఎంపిక చేసిన ఆసుపత్రుల్లో అవసరమైన సౌకర్యాలు, సిబ్బంది నియామకాలను కూడా చేపట్టినట్లు చెబుతున్నారు. రూ.120 కోట్లు వెచ్చించి క్యాథ్ లాబ్స్ నిర్మాణం చేపట్టింది, రాష్ట్ర ప్రభుత్వం. ూఎఖీఖీ ఉఉఊ గుంటూరు, ఉఉఊ కర్నూలు, ఐఉఊ విశాఖపట్నం నాలుగు హబ్స్ గా ఏర్పాటు చేశారుగ్రామీణ ప్రాంతాల్లో ంఔఓలు, ఫ్యామిలీ డాక్టర్, కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్ వ్యవస్థను వినియోగించి గుండెపోటు లక్షణాల పై ప్రజల్లో అవగాహన కల్పించనున్నారు. గుండెపోటుకు గురైన వ్యక్తిని గుర్తించి 108 అంబులెన్స్ ద్వారా సమీపంలోని స్పోక్స్ సెంటర్ కు తరలిస్తారు. పైలెట్ ప్రాజెక్టు కింద చిత్తూరులో 13, కర్నూలు 16, గుంటూరు 15, విశాఖపట్నంలో 17 స్పోక్స్ సెంటర్లు ఏర్పాటు చేశారు. ఇక్కడ శిక్షణ పొందిన సిబ్బంది రోగికి అత్యవసర ప్రాథమిక చికిత్స అందిస్తారు. తదనంతరం రోగిని క్యాథ్ ల్యాబ్స్ ఉన్న జిల్లా ఆసుపత్రులు లేదా టీచింగ్ హాస్పటల్ కు రిఫర్ చేస్తారు. .గుండె వ్యాధులను తగ్గించేందుకు అత్యుత్తమమైన, నాణ్యమైన హార్ట్ కేర్ సర్వీసులను రాష్ట్రంలోని అన్ని మెడికల్ కాలేజీలు, జిల్లా ఆసుపత్రుల్లో అందుబాటులో ఉంచాలని సీఎం వైయస్ జగన్ ఆదేశించారు. కార్డియాలజీ విభాగంలో అవసరమైన వైద్యులు, ఇతర సిబ్బంది నియామకాల కోసం వేగంగా అవసరమైన పోస్టులను కూడ మంజూరు చేశారు. రాష్ట్రంలోని 11 మెడికల్ కాలేజీలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో కార్డియాలజీ, క్యాథ్ ల్యాబ్, సీటీవీఎస్ విభాగాల్లో 94 పోస్టులను మంజూరు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులతో పాటు, టెక్నికల్ అసిస్టెంట్స్, ల్యాబ్ మరియు ఓటీ విభాగాల్లో రెగ్యులర్ మరియు కాంట్రాక్టు పద్ధతిలో 94 పోస్టులకు అనుమతి చేస్తూ జీవో జారీ అయ్యింది. దీంతో కార్డియాలజీ, కార్డియోవాస్క్యులర్ సేవలు ప్రజలకు మరింత చేరువవుతాయి. ూఇఓఎ పైలెట్ ప్రాజెక్ట్ విజయవంతంగా అమలు చేసేందుకు శరవేగంగా పనులు జరుగుతున్నాయని వైద్య ఆరోగ్య శాఖ అధికారులు తెలిపారు. సెప్టెంబర్ 29, 2023న ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. జనవరి 2024 నుండి ూఇఓఎ ప్రాజెక్టును రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తరించేందుకు ప్రభుత్వం ప్రణాళికలను సిద్ధం చేసింది. అన్ని టీచింగ్ హాస్పటల్స్ లో కార్డియాలజీ, కార్డియో వాస్క్యులర్ విభాగాలను బలోపేతం చేసి, కార్డియాక్ సేవలను పెంపొందించేందుకు ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తోంది.

## పవన్ కు వినతుల వెల్లువ

(మొదటిపేజీ తరువాయి)

వెల్లడించారు. 30 వేల పై చిలుకు అమ్మాయిలు మిస్ అవుతున్నారని ఎప్పటి నుంచో కేంద్ర నిఘా సంస్థలు చెబుతున్నాయని పవన్ అన్నారు. పోలీసు శాఖ ఎందుకు ఈ కేసు విషయంలో ముందుకు వెళ్లడం లేదన్నారు. రిట్ పిటిషన్ ఎందుకు విత్ డ్రా చేసుకోమంటున్నారని నిలదీశారు. వీరి వెనక వైసీపీ నేతలు ఉన్నారా? అని ప్రశ్నించారు. బాధితుల మీద దాడి జరిగితే ఊరుకోబోమన్నారు. వారికి జనసేన అండగా ఉంటుందని పవన్ తెలిపారు.అలాగే దివ్యాంగుల స్కూల్ యజమాని సైతం పవన్‌కు ఓ ఫిర్యాదు చేశారు. తాను ఉషోదయ జంక్షన్ జీవీఎంసీ స్థలంలో కొంత భాగాన్ని లీజ్‌కు తీసుకొని దివ్యాంగుల స్కూల్ నడిపిస్తున్నానని దాని యజమాని జనవాణిలో ఫిర్యాదు చేశారు. వైసీపీ నేతలు వేధించి… తన స్కూల్ ని కరోనా సమయంలో మూయించారని ఆవేదన వ్యక్తం చేశారు. దివ్యాంగుల పిల్లల కోసం ఉచితంగా స్కూల్ నడిపిస్తున్నానన్నారు. వైసీపీ నేతల వేధింపుల కారణంగా 200 మంది విద్యార్థులు రోడ్డున పడ్డారని పవన్ దృష్టికి యాజమాన్యం తీసుకువెళ్లింది.మన్యంలో ముఖ్యమంత్రి బంధువులకు చెందిన షిరిడిసాయి ఎలక్ట్రికల్స్ అనే సంస్థకు విద్యుత్ ప్రాజెక్టు ఇచ్చారనిదాని వల్ల వర్షాలుపడి నాలుగు పంచాయతీలు మునిగిపోతాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వీరంతా వచ్చి పవన్‌కు మొరపెట్టుకున్నారు. ఎల్జి పాలిమర్స్ బాధితులు కూడా పవన్ కల్యాణ్‌ను కలిశారు. అక్కడ ఉన్న ప్రజలకు చాలా రకం అయిన అంటువ్యాధులతో పడుతున్నామమని.. ఆరోగ్యశాఖ నుంచి గతంలో ఇచ్చిన మాటలు మాత్రం మాటలకే పరిమితం అయిపోయాయి కానీ బాధితులకు న్యాయం జరగలేదని ?న్నారు. వైస్సార్సీపీ నాయకులు చేసిన శంకుస్థాపన శిలాలకే పరిమితం అయ్యాయి కానీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల నామరూపాలు కనిపించిన పరిస్థితి ప్రస్తుతం కనిపిస్తుందని బాధితులు పవన్ దృష్టికి తీసుకెళ్లారు. 350 కుటుంబాలకు ఉపాధి, హాస్పిటల్ ఇస్తాము అని ప్రభుత్వం మాట ఇచ్చినప్పటికీ పట్టించుకోలేదని పవన్ మండిపడ్డారు. విశాఖ రాజధాని అని కేకలు వేసే ముందు విశాఖ ప్రజల కష్టలు తెలుసుకొని విశాఖ విషవాయువులు లేని ప్రాంతం చేయాలని పవన్ సూచించారు.

## గంగవరం పోర్టు వద్ద ఉద్రిక్తత

(మొదటిపేజీ తరువాయి)

చేస్తున్నారు.ఒకవైపు పోలీసులు, మరోవైపు కార్మికుల దూకుడుతో పోర్టు ఏరియాలో వెదర్ హీటెక్కింది. ఇరు వర్గాల మధ్య తోపులాట జరిగింది. ఒకరి నొకరు నెట్టుకొన్నారు. దీంతో పోలీసులకు, కార్మికులకు గాయాలు అయినట్టు సమాచారం. సీఐలకి కూడా గాయాలు అయినట్టు చెబుతున్నారు. గంగవరం పోర్ట్ గేట్ ముట్టడి కార్మికులు ప్రయత్నించారు. వైస్సార్సీపీ ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి గట్టిగా ప్రతిఘటించారు. ఎక్కడా కార్మికులు వెనక్కి తగ్గలేదు. ముళ్ల పొదలు, అక్కడ వేసిన కంచెలు దాటుకొని గేట్‌ను ముట్టడించారు. ఈ క్రమంలోనే పోలీసులకు, కార్మికులకు గాయాలు అయినట్టు తెలుస్తోంది. కనీస వేతనం 36 వేలు ఇవ్వాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికే తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. పోర్టు బంద్‌కు పార్టీలకు అతీతంగా కుటుంబాలతో కలిసి కార్మికులు గంగవరం పోర్టు వద్దకు వచ్చారు. అందుకే తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

### దిద్దుబాటు చర్యలు

విశాఖలోని గంగవరం పోర్టు వద్ద కార్మికులు చేపట్టిన ఆందోళనలు ఉద్రిక్తతకు దారి తీయడంతో యాజమాన్యం చర్చలు పిలిచింది. జిల్లా అధికారుల సమక్షంలో జరిగిన చర్చల్లో కొన్ని కీలకమైన డిమాండ్లకు అంగీకరించారు. వాటి వివరాలను కార్మికులకు ఆర్డీవో వివరించారు. కార్మికులు మొదటి నుంచి చేస్తున్న డిమాండ్ తమకు 24 వేల నుంచి 36 వేల రూపాయల వరకుజీతాలు ఇవ్వాలని. దీనికి యాజమాన్యం ఒప్పుకో లేదు. అయితే దీనికి బదులు వన్‌టైం సెటిల్‌మెంట్ కింద ప్రతి కార్మికుడికి పదివేల రూపాయలు ఇవ్వడానికి అంగీకరించింది. దీనికి తోడు ఇంక్రిమెంట్ ఇచ్చేటప్పుడు అదనంగా వెయ్యి రూపాయలు ఇవ్వడానికి అంగీకరించింది. గతంలోనే ఈ ప్రతిపాదనను జిల్లా కలెక్టర్ ప్రస్తావించారు. అయితే కార్మికులు దీనికి ఒప్పుకోలేదు. ఇప్పుడు మళ్లీ అదే ప్రతిపాదన తెరపైకి తీసుకొచ్చారు. సమ్మె చేస్తున్నారన్న కారణంతో ఉద్యోగాల నుంచి తీసివేసిన ఐదుగురు కార్మికులను ఉద్యోగంలోకి తీసుకోవడానికి కూడా గంగవరం పోర్టు యాజమాన్యం ఒప్పుకుంది. అయితే గంగవరం పోర్టును ప్రస్తుత యాజమాన్యం బాధ్యతలు తీసుకోక ముందు ఉద్యోగాలు కోల్పోయిన వారిని పనిలోకి తీసుకోవడానికి అంగీకరించలేదు. డెత్ బెనిఫిట్స్ విషయంలో ఈఎస్ఐ రూల్స్ ఎలా ఉంటే అలా ఇచ్చేందుకు గంగవరం పోర్టు అధికారులు ఓకే చెప్పారు. ప్రస్తుతం 45 రోజుల నుంచి సమ్మె చేస్తున్న కార్మికులకు జీతాలు ఇచ్చేందుకు ఒప్పుకోలేదు. నో వర్క్ నో పే అనే రూల్ దేశవ్యాప్తంగా అమలులో ఉందని తెలియజేసింది. అందుకే సమ్మె చేసిన కాలాన్ని ఎల్‌వోపీగా పరగణించబోతున్నట్టు చెప్పుకొచ్చింది. కార్మికులు డిమాండ్ చేస్తున్నట్టు సమాన పనికి సమాన వేతనం అ? అంశం చర్చకు రాలేది ఆర్డీవో చెప్పారు. ఇప్పటికైనా కార్మికులు శాంతించి ఇవాళ్టి నుంచి విధులకు హాజరుకావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. యాజమాన్యంతో సంబంధం లేకుండా ప్రభుత్వం గ్యారెంటీతో బ్యాంకు రుణాలు ఇచ్చేందుకు కూడా అధికారులు ఓకే చెప్పారు. మరోవైపు కార్మికులు ఆగ్రహం మాత్రం చల్లారలేదు. తమ పొట్ట కొట్టిన వాళ్లు కోట్లు గడిస్తున్నారని తాము మాత్రం అర్ధాకలితో పడుకుంటున్నామంటున్నారు. అధికార పార్టీల అండ చూసుకొని అదానీ రెచ్చిపోతున్నారని నాలుగు గేట్లు పగులగొట్టుకొచ్చిన తమకు మరో గేటు దాటడం పెద్ద కష్టం కాదన్నారు.



తమ డిమాండ్లకు ఓకే చెప్పకుంటే మాత్రం సముద్ర మార్గంలో వచ్చి ముట్టడిస్తామని హెచ్చిరించారు. ఒక్కసారి సముద్రమార్గం నుంచి వస్తే కార్గోషిప్‌లను ఆపేస్తామని కార్మిక సంఘాలు హెచ్చరించాయి. తమకు సముద్ర కొత్త కాదని వేల మంది ప్రజలతో కచ్చితంగా ముట్టడిస్తామని అన్నారు. అదానీ సంపాదిస్తున్న లాభాల్లో 2 శాతమే అడుగుతున్నామని అన్నారు. పక్కనే ఉన్న విశాఖ పోర్టులో ఉద్యోగులకు కనీస వేతనం 40 వేలకుపై ఉంటే తమకు ఇక్కడ అందులో సగం కూడా లేదన్నారు. ఉదయం నుంచి గంగవరం పోర్టు వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.45 రోజులుగా నిరసన దీక్షలు చేస్తున్న కార్మికులు ఇవాళ పోర్టు బంద్‌కు పిలుపునిచ్చారు. పోర్టు ముట్టడికి యత్నించారు. ఈ ఆందోళనకు కార్మికులు కుటుంబాలు వివిధ రాజకీయ పార్టీలు కదలి వచ్చాయి. ఈ బంద్ పిలుపుతో ఆ ప్రాంతాన్ని పోలీసులు చుట్టుముట్టారు. అయినా కార్మికులు వెనక్కి తగ్గలేదు. తాత్కాలికంగా ఏర్పాటు చేసిన గేట్లు, ముళ్ల కంచెలను దాటుకొని దూసుకెళ్లారు. ఈ ఉద్రిక్తతో పోలీసులకు గాయాలు అయ్యాయి. కార్మికులు కూడా గాయపడ్డారు కొందరు స్పృహ తప్పి పడిపోయారు. పరిస్థితి మరింత ఉద్రిక్తతంగా మారకుండా గంగవరం పోర్టు యాజమాన్యంతో అధికారులు చర్చలు జరిపారు.

## సీబీఐకి అనంతబాబు కేసు

(మొదటిపేజీ తరువాయి)

ఎందుకు కేసులో చేర్చలేదని ప్రశ్నించింది. కేవలం ఎమ్మెల్సీ అనంత బాబును మాత్రమే కేసులో ఎందుకు చేర్చడం కోర్టు ప్రభుత్వ న్యాయవాదిని ప్రశ్నించింది. ఈ కేసులో పోలీసులు దర్యాప్తు సరిగా చేయలేదని, సహ నిందితుల్ని వదిలేశారని సుబ్రహ్మణ్యం తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఈ కేసు విచారణ సందర్భంగా కేసు వివరాలను సీల్డ్ కవర్‌లో హైకోర్టుకు ప్రభుత్వం అందించింది.సింగిల్ జడ్జి ఆదేశాలకు అనుగుణంగా అనుబంధ ఛార్జ్‌షీట్ లేదని హైకోర్టు ధర్మాసనం అభిప్రాయపడింది. డ్రైవర్ హత్య కేసును సీబీఐ విచారణకు అప్పగించాలని బాధితుడి తల్లిదండ్రులు వేసిన పిటిషన్‌పై హైకోర్టులో విచారించింది. పిటీషనర్ తరపున ప్రముఖ న్యాయవాది జడ శ్రవణ్ కుమార్ కోర్టులో వాదనలు వినిపించారు. ఈ హత్య కేసులో నిందితుడిగా ఉన్న ఎమ్మెల్సీ అనంతబాబు పోలీసుల దర్యాప్తును ప్రభావితం చేస్తున్నారని కోర్టుకు దృష్టికి తీసుకెళ్లారు న్యాయవాది శ్రవణ్. కోర్టు ఆదేశించినా సీసీటీవీ కెమెరా విజువల్స్ లో ఉన్నవారిని పోలీసులు పట్టుకోలేదని హైకోర్టు అభ్యంతరం తెలిపింది. ఈ హత్యలో వారి పాత్ర లేదని ఎలా నిర్ధారణకు వచ్చారు కోర్టు ప్రభుత్వ న్యాయవాదిని ప్రశ్నించింది. ఆ వివరాలను అదనపు ఛార్జ్‌షీట్‌లో ఎందుకు పేర్కొనలేదని పోలీసులను కోర్టు ప్రశ్నించింది. దీనిపై వివరణ ఇవ్వాలని పోలీసులను ఆదేశించింది.ఈ కేసును సీబీఐకి ఇవ్వొద్దని ఎమ్మెల్సీ అనంతబాబు తరపు న్యాయవాది వాదనలు వినిపించేందుకు ప్రయత్నించారు. కానీ ఆయన వాదనలు వినేందుకు హైకోర్టు అంగీకరించలేదు. ఈ కేసులో తీర్పును రిజర్వ్ చేసింది. మాజీ డ్రైవర్ హత్య కేసులో అనంతబాబు ప్రస్తుతం బెయిల్ పై ఉన్నారు. అనంతబాబుకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది. అనంతబాబును అరెస్టు చేసిన 90 రోజులు దాటినా పోలీసులు ఛార్జ్ షీట్ దాఖలు చేయకపోవడం, పలు కారణాలు ఛార్జ్ షీట్ దాఖలు ఆలస్యం చేయడంతో సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది. పోలీసులు ఉద్దేశపూర్వకంగానే దోషులను తప్పించేందుకు దర్యాప్తు చేయడం లేదని సుబ్రహ్మణ్యం తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. సీబీఐ విచారణతో తమను న్యాయం జరుగుతోందని, ఈ కేసులో సీబీఐకి అప్పగించాలని కోర్టును కోరారు.

## స్పేస్ క్రాఫ్ట్ నుంచి విడిపోయిన చంద్రయాన్

(మొదటిపేజీ తరువాయి)

ముగియవు ఎందుకంటే దీని తర్వాత, ల్యాండర్ చంద్రుని సరిహద్దులోకి ప్రవేశించినప్పుడు దాని వేగం ఇంకా పెరుగుతుంది. అప్పుడు శాస్త్రవేత్తలు ల్యాండర్‌ను డీబూస్ట్ చేస్తారు. విక్రమ్ ల్యాండర్ ప్రొపల్షన్ మాడ్యూల్ నుండి విడిపోయిం ఆగస్టు 23న చంద్రుని ఉపరితలంపై దిగుతుందని నమ్ముతున్నారు. ఇస్రో శాస్త్రవేత్త టీవీ వెంకటేశ్వన్ తెలిపిన వివరాల ప్రకారం.. ల్యాండర్ లోపల రోవర్ ఉంది. ఇప్పటి వరకు ల్యాండర్ విక్రమ్ రోవర్‌ను మోస్తున్న ప్రొపల్షన్ మాడ్యూల్‌తో ప్రయాణిస్తోంది.. నిన్న చంద్రుడికి దగ్గరగా ఉండే 153 చీ 163 కిలోమీటర్ల కక్ష్యలోకి ప్రవేశించిన చంద్రయాన్-3 మిషన్ లో భాగంగా.. ల్యాండర్ విడిపోయింది. మధ్యాహ్నం ఒంటి గంటకు స్పేస్ క్రాఫ్ట్ నుంచి విక్రమ్ ల్యాండర్ సపరేషన్ జరిగింది. చంద్రుడి చుట్టూ పరిభ్రమించడం పూర్తి అయిపోయినుంచి చంద్రుడిపై దిగే ప్రక్రియ మొదలైంది. ప్రొపల్షన్ మాడ్యూల్ నుంచి ల్యాండర్ మాడ్యూల్ వేరు పడుతుంది. ఇలా విడిపోయిన విక్రమ్ ల్యాండర్ చంద్రుని గురుత్వాకర్షణ శక్తిని బట్టి క్రమంగా చంద్రుని ఉపరితలానికి దగ్గరవుతుంది. అలా ఆగస్టు 23వ తేదీన జాబిలిపై సాఫ్ట్ ల్యాండ్ అవుతుంది. అలా స్మూత్ ల్యాండ్ అయితే చంద్రయాన్-3 మిషన్ విజయవంతం అయినట్లు. నిన్న చివరి కక్ష్యలోకి ప్రవేశించిన చంద్రయాన్-3.. అక్కడి నుంచి 100కిలోమీటర్ల దూరం వస్తుంది. అప్పుడు ల్యాండర్ సెపరేషన్ ప్రక్రియ మొదలవుతుంది. సరిగ్గా మరో వారంలో చంద్రయాన్-3 చంద్రుడిని చేరుతుంది. అనుకున్నది అనుకున్నట్లు, ప్రణాళికాబద్ధంగా జరిగితే చంద్రయాన్-3 విజయవంతం అవుతుంది.ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి జూలై 14న చంద్రయాన్-3ని విజయవంతంగా ప్రయోగించిన సంగతి తెలిసిందే. ఈ అంతరిక్ష నౌక ఆగస్టు 23న చంద్రుడి ఉపరితలంపై ల్యాండ్ అవనుంది. ఇప్పటికే అంతరిక్ష నౌక ఇటీవల చంద్రుడి దూరంలో మూడింట రెండు వంతుల దూరాన్ని కవర్ చేసింది. ఆగస్టు 23న చంద్రుడి ఉపరితలంపై చంద్రయాన్ ల్యాండింగ్ అయితే చరిత్ర సృష్టించినట్లే.చంద్రుడిపై చంద్రయాన్-3 సాఫ్ట్ ల్యాండింగ్‌ను నిర్ధారించడానికి వివిధ ఎలక్ట్రానిక్, మెకానికల్ సబ్‌సిస్టమ్‌లతో కూడిన నావిగేషన్ సెన్సార్లు, ప్రొపల్షన్ సిస్టమ్‌లు ఉన్నాయి. వాటితో పాటుగా రోవర్‌ను సురక్షితంగా దించడానికి టూ-వే కమ్యూనికేషన్-సంబంధిత యాంటెనాలు, ఇతర ఆన్‌బోర్డ్ ఎలక్ట్రానిక్స్ యంత్రాంగాలు ఉన్నాయి. చంద్రయాన్ ప్రధాన లక్షాలు మొదటగా సురక్షిత ల్యాండింగ్ చేయడం, చంద్రుడిపై రోవర్‌ను దించడం, ఇన్-సిటు శాస్త్రీయ ప్రయోగాలు చేయడమే. చంద్రయాన్-3 అభివృద్ధి దశ జనవరి 2020లో ప్రారంభమైంది. 2021లో ప్రయోగించాల్సి ఉంది. అయితే కోవిడ్-19 మహమ్మారి కారణంగా మిషన్ కొంత కాలం వాయిదా పడుతూ వచ్చింది. 2019లో చంద్రయాన్-2 చంద్రుని ఉపరితలంపై సాఫ్ట్ ల్యాండింగ్ సమయంలో సవాళ్లను ఎదుర్కొన్న సవాళు ,, ప్రధాన మిషన్ విఫలమడంతో శాస్త్రవేత్తలు చంద్రయాన-3కి శ్రీకారం చుట్టారు.చంద్రయాన్-1 మిషన్ సమయంలో ఉపగ్రహం చంద్రుని చుట్టూ 3400 కంటే ఎక్కువ సార్లు తిరిగింది. ఆగష్టు 29, 2009న అంతరిక్ష నౌకతో కమ్యూనికేషన్ కోల్పోవడంతో మిషన్ ముగిసింది. తాజాగా ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో) చైర్మన్ సోమనాథ్ గత వారం చంద్రయాన్ 3 పురోగతిపై విశ్వాసం వ్యక్తం చేశారు. అన్ని వ్యవస్థలు ప్రణాళికాబద్ధంగా పనిచేస్తున్నాయని భరోసా ఇచ్చారు. ప్రస్తుతం అంతా సవ్యంగా జరుగుతోందని, ఆగస్ట్ 23న చంద్రునిపై ల్యాండింగ్ చేసేందుకు వరకు వరుసగా కక్ష్య విన్యాసాలు చేస్తున్నామన్నారు.

## క్లౌడ్‌బస్ట్ వల్ల భారీ వరదల వల్ల వేలాడుతోన్న రైల్వే ట్రాక్


షిమ్లా ఆగష్టు 17

హిమాచల్ ప్రదేశ్‌లో ఆకస్మిక వర్షాలు, వరదలు బీభత్సం సృష్టిస్తున్నాయి. షిమ్లాతో పాటు అనేక ప్రాంతాల్లో భీకర స్థాయిలో నష్టం వాటిల్లింది. నాలుగు రోజులుగా కురుస్తున్న వానల వల్ల రోడ్లు, ఇండ్లు కొట్టుకుపోతున్నాయి. సమ్మర్ హిల్ వద్ద ఉన్న షిమ్లా-కల్కా రైల్వే లైన్ డ్యామేజ్ అయ్యింది. క్లౌడ్‌బస్ట్ వల్ల భారీ వరద రావడంతో.. రైల్వే ట్రాక్ కింద ఉన్న మట్టి ఊడ్చుకుపోయింది. దీంతో ఆ రైల్వే ట్రాక్ వేలాడుతోంది దీనికి సంబంధించిన వీడియో ఒకటి వైరల్ అవుతోంది. ఇతర ప్రదేశాల్లోనూ రైల్వే ట్రాక్ అక్కడక్కడ ధ్వంసమైంది.

# ఒక్కటైన బాలినేని, మాగుంట వర్గాలు

**ఒంగోలు, ఆగస్టు 17 :**

ఒంగోలు రాజకీయాలు రసవత్తరంగా మారాయి. మంత్రి పదవి కోల్పోయిన తర్వాత జిల్లా బాధ్యతలు కూడా దక్కకపోవడంతో ప్రాంతీయ సమన్వయకర్త పదవిని కూడా బాలినేని వదిలేసుకున్నారు. మరోవైపు జిల్లాపై పట్టు నిలుపుకునేందుకు మాగుంటతో జట్టు కట్టారనే ప్రచారం జరుగుతోంది. వచ్చే ఎన్నికల్లో ఒంగోలులో పట్టు నిలుపుకోవాలని భావిస్తున్న మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస రెడ్డి ఇప్పటి నుంచి పావులు కదపడం ప్రారంభించారు. మరోవైపు వచ్చే ఎన్నికల్లో సీటు దక్కుతుందో లేదోననే టెన్షన్‌తో ఉన్న మాగుంటను కూడా తనతో జట్టు కలుపుకోవడం జిల్లా రాజకీయాలను రసవత్తరంగా మార్చింది.ప్రకాశం జిల్లాలో రాజకీయాలు వేడెక్కాయి.ఇళ్ల పట్టాల వ్యవహారంలో తాను అక్రమాలకు పాల్పడినట్టు నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటానని మాజీ మంత్రి, ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి ఆగష్టు 15 వేడుకల్లో సవాల్ విసిరారు.జిల్లాలో నిస్వార్థంగా పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేస్తున్నామని, బురద చల్లడానికి ప్రయత్నం చేస్తే పేదలు క్షమించరని, స్కామ్‌లు నిరూపించలేకపోతే రాజకీయ సన్యాసం చేస్తారా అని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిచి తీరుతానని బాలినేని స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల్లో తాను ఒంగోలు అసెంబ్లీ నుంచి, ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి ఒంగోలు నుంచే పోటీ చేస్తామని బాలినేని శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.ఒంగోలు నగర పాలకసంస్థ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకలకు ఎంపీ మాగుంటతో కలిసి ఆయన హాజరయ్యారు. వచ్చే ఎన్నికల్లో తాను నియోజకవర్గం మారుతానంటూ వస్తున్న ప్రచారంలో వాస్తవం లేదన్నారు. కొందరు





కావాలనే ఇటువంటి ప్రచారం చేస్తున్నారని, వాటిని నమ్మొద్దన్నారు.ఒంగోలు ఎమ్మెల్యేగా తాను, ఎంపీగా మాగుంట శ్రీనివాసులురెడ్డి పోటీ చేయటం తథ్యమని చెప్పారు.ఒంగోలు రాజకీయాలపై పట్టు నిలుపుకునే విషయం ముఖ్యమంత్రి సమీప బంధువులైన వైవీ.సుబ్బారెడ్డికి, బాలినేని శ్రీనివాస రెడ్డి మధ్య విభేదాలు ఉన్నాయి. వైవీ సుబ్బారెడ్డి సోదరిని బాలినేని వివాహం చేసుకున్నారు. వైఎస్సార్ అనుచరుడిగా బాలినేని రాజకీయాల్లో ఎదిగారు. వైఎస్ మంత్రివర్గంలో పనిచేశారు. ఆ తర్వాత జగన్ కోసం కాంగ్రెస్ పార్టీని వీడారు.ఈ క్రమంలో కొన్నాళ్లుగా బాలినేని, వైవీ సుబ్బారెడ్డి కుటుంబాల మధ్య పొసగడం లేదు. 2014 ఎన్నికల్లో ఒంగోలు ఎంపీగా వైవీ సుబ్బారెడ్డి పోటీ చేసి గెలుపొందారు. 2019ఎన్నికల్లో పోటీ చేయలేదు. 2024 ఎన్నికల్లో వైవీ సుబ్బారెడ్డి కుమారుడు విక్రాంత్ రెడ్డి పోటీ చేస్తారని ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలోనే బాలినేని, మాగుంట జట్టు కట్టినట్టు చెబుతున్నారు.బాలినేని రాజకీయ భవితవ్యంపై గత కొన్నాళ్లుగా ప్రకాశం జిల్లాలో చర్చ సాగుతోంది. ఒకప్పుడు ఉమ్మడి ప్రకాశం జిల్లా మొత్తాన్ని తన గుప్పెట్లో ఉంచుకున్నారని బాలినేనిపై విమర్శలు ఉన్నాయి. మంత్రి వర్గంలో పదవి కోల్పోయిన తర్వాత కనీసం జిల్లా బాధ్యతలు తనకు ఇవ్వాలని కోరినా జగన్ అందుకు అంగీకరించలేదు. తాజాగా సుబ్బారెడ్డి కుటుంబం క్రియాశీల రాజకీయాల్లోకి వచ్చేందుకు ప్రయత్నిస్తున్నారనే వార్తలతో బాలినేని అలర్ట్ అయ్యారు.బాలినేని కూ?డ తన కుమారుడికి పొలిటికల్ ఎంట్రీ ఇవ్వాలని భావిస్తున్నారు. అటు ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో అరెస్ట్ కావడానికి ముందు మాగుంట రాఘవ వచ్చే ఎన్నికల్లో ఒంగోలు నుంచి పోటీ చేస్తారని ఎంపీ మాగుంట శ్రీనివాసుల రెడ్డి ప్రకటించారు. దీంతో ఒంగోలు పార్లమెంటు స్థానానికి పోటీ తీవ్రమైంది. జిల్లా రాజకీయాలపై పట్టు నిలుపుకోవడంతో పాటు భవిష్యత్తును కాపాడుకునే క్రమంలో బాలినేని, మాగుంట కుటుంబాలు ఒక్కటైనట్టు కనిపిస్తోంది. గతంలో వీరిద్దరూ ఒకరిపై ఒకరు విమర్శలు గుప్పించుకున్నారు. ఎంపీ మాగుంటపై బాలినేని తీవ్ర స్థాయిలో విరుచుకుపడిన ఉదంతాలు కూడా ఉన్నాయి.

# గెలుపు గుర్రాలకే టిక్కెట్లు...

## క్లారిటీ ఇచ్చేసిన అధిష్టానం

**విజయవాడ, ఆగస్టు 17 :**

మొహమాటం లేదు.. ఫీల్ అవుతారన్న ఫీలింగూ లేదు.. గెలిచే అవకాశం ఉంటేనే ఛాన్స్. లేదంటే అంతే సంగతులు. ఏపీలో ఎన్నికల హడావిడి మొదలవుతున్న వేళ వైసీపీ అధిష్ఠానం ఆ పార్టీ నేతలకు తేల్చిచెప్పిన మాటలివి. అధిష్టానం చుట్టూ తిరిగితే ఉపయోగంలేదు.. గల్లీగల్లీకి వెళ్లాల్సిందే. పైరవీలతో కాదు.. ప్రజల్లో ఉంటేనే టికెట్ అంటూ టికెట్ల కేటాయింపు విషయంలో స్పష్టమైన వైఖరితో ముందుకు సాగుతోంది ఫ్యాన్ పార్టీ.ఏపీలో కూడా ఎన్నికలకు సమయం ఆసన్నమైంది. గడిచిన నాలుగేళ్లు ఒక లెక్క.. ఈ ఎనిమిది నెలలు మరో లెక్క. అందుకే అన్ని పార్టీల అధినేతలు బుర్రలకు పదును పెడుతున్నారు. రానున్న ఎన్నికలలో మళ్లీ గెలవాలంటే ఏం చేయాలి? ఎమ్మెల్యేల పనితీరు ఎలా ఉంది? తమ పార్టీకి నష్టం తెచ్చిపెట్టే ఎమ్మెల్యేలు ఎవరనే దానిపై దృష్టి పెట్టారు. అయితే ఎన్నికల్లో టికెట్లు ఎవరికివ్వాలనే అంశంపై వైసీపీ అధిష్ఠానం స్పష్టమైన విధానాన్ని ఎంచుకుంది. ప్రజాబలం ఉన్న నేతలకే అవకాశాలు ఇవ్వాలని ఈ విషయంలో మరో అభిప్రాయానికి తావివ్వకూడదని స్పష్టమైన సంకేతాలు ఇచ్చింది.ఇదే విషయాన్ని ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి తేల్చిచెప్పారు. ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది టికెట్ ఆశించేవారి సంఖ్య పార్టీలో పెరుగుతోందని, కానీ.. అందరికీ టికెట్ ఇవ్వలేమన్నారు. బలాబలాలను బట్టే అభ్యర్థుల ఎంపిక ఉంటుందని స్పష్టం చేశారు. పార్టీ నిర్ణయం నచ్చనివారు వారికి నచ్చిన నిర్ణయం తీసుకోవచ్చని.. ఇందులో ఎవరి బలవంతం ఉండదని ఖరాఖండిగా చెప్పారు సజ్జల.అటు చంద్రబాబు, ఇటు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ దూకుడు పెంచడంతో తమ పార్టీ ఎమ్మెల్యేల పనితీరును వైసీపీ అధిష్ఠానం సీరియస్‌గా గమనిస్తోంది. ఎప్పటికప్పుడు సమీక్షలు చేస్తోంది. ఎవరికైనా మార్కులు, గ్రేడ్లు తగ్గితే మాత్రం.. అస్సలు ఊరుకునేది లేదని హైకమాండ్ హెచ్చరికలు ఇస్తోంది. ఇప్పటికే ఎమ్మెల్యేల పనితీరు, నియోజకవర్గాలలో పరిస్థితిపై సర్వేలు తెప్పించుకున్న సీఎం జగన్? గతంలో ఎమ్మెల్యేలకు క్లాసులు కూడా పీకారు.పర్ఫామెన్స్ వీక్ ఉన్న వారందరికీ ఇప్పటికే ఒకసారి తాడేపల్లి ప్యాలెస్‌లో వర్క్ షాప్ నిర్వహించి మరీ చక్కదిద్దుకోవాలని హెచ్చరించారు. ఇకనైనా పని తీరు మార్చుకోకపోతే టికెట్లు ఇవ్వడం కష్టమేనని కూడా అప్పుడే తేల్చేశారు. అయితే వారిలో ఎందరిలో మార్పు వచ్చిందో.. ఎందరిలో మార్పు రాలేదో తెలియదు కానీ.. పని గ్రాఫ్ పడిపోయిన ఎమ్మెల్యేలకు మాత్రం వచ్చే ఎన్నికలలో టికెట్ దక్కే అవకాశాలు ఇసుమంతైనా లేవని తేటతెల్లమైపోయినట్లు తాడేపల్లి ప్యాలెస్ వర్గాల నుంచే గట్టిగా వినిపిస్తోంది.

# బెజవాడలో ముగ్గురు పేర్లు ఖరారు...








**విజయవాడ, ఆగస్టు 17 :**

విజయవాడలోని మూడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో వైసీపీ తరపున పోటీ చేసే అభ్యర్థుల పేర్లను ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ప్రకటించేశారు. ఇద్దరు సిట్టింగ్ ఎమ్మెల్యేలతో పాటు దేవినేని అవినాష్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు.వచ్చే ఎన్నికల్లో ఎవరికి టిక్కెట్ దక్కుతుందో, ఎవరి అదృష్టం మారిపోతుందోననే ఆందోళన వైసీపీ నాయకులందరిలో ఉంది. సర్వే ఫలితాలు, సమీక్షలు, గడపగడప పర్యటనలు, నాలుగైదు సర్వేల్లో అభ్యర్థుల జాతకాలు పరిశీలించిన తర్వాత కానీ క్లారిటీ ఇచ్చే పరిస్థితి కనిపించడం లేదు. అయితే విజయవాడలో పోటీ చేసే ముగ్గురు అభ్యర్థుల పేర్లను మాత్రం ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ప్రకటించారు.మూడు అసెంబ్లీ నియోజక వర్గాల్లో పోటీ చేసే అభ్యర్థులను సజ్జల రామకృష్ణారెడ్డి ప్రకటించారు. విజయవాడ తూర్పులో దేవినేని అవినాష్, విజయవాడ సెంట్రల్‌లో మల్లాది విష్ణు, విజయవాడ పశ్చిమం నుంచి వెలంపల్లి శ్రీనివాస్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.గత కొద్ది నెలలుగా విజయవాడ సిట్టింగ్ ఎమ్మెల్యేలను మారుస్తారంటూ విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. వెల్లంపల్లి, మల్లాది విష్ణుల స్థానంలో ఇతరుల్ని బరిలో దింపుతారని పార్టీతో పాటు బెజవాడ పొలిటికల్ సర్కిల్స్‌లో ప్రచారం జరుగుతోంది. అనూహ్యంగా సిట్టింగ్ ఎమ్మెల్యేలిద్దరి పేర్లు సజ్జల నోటి వెంట రావడంతో అంతా అవాక్కయ్యారు. ఇది సిఎం నిర్ణయమా, సజ్జల యథాలాపంగా అన్నారో తెలీక తలలు పట్టుకుంటున్నారు.విజయవాడ పశ్చిమ నియోజక వర్గంలో తనకు టిక్కెట్ ఇవ్వకపోతే తాను సూచించిన వారికి టిక్కెట్ ఇవ్వాలని వెల్లంపల్లి కోరినట్టు వార్తలు వచ్చాయి. ఈ క్రమంలో వెల్లంపల్లి అనుచరులుగా ఉన్న వారు కూడా ఎమ్మెల్యే పదవిపై గంపెడాశలు పెట్టుకున్నారు. ఇప్పుడు మళ్లీ వారినే గెలిపించాలని సజ్జల చెప్పడంతో అంతా ఉసూరుమంటున్నారు.రాష్ట్రంలో హింసాత్మక సంఘటనలు, అల్లర్లు, సంక్షోభాలను సృష్టించడం ద్వారా అధికారం పొందాలని చంద్రబాబు దుర్మార్గమైన ఆలోచనలు చేస్తున్నారని సజ్జల రామకృష్ణారెడ్డి ఆరోపించారు. చంద్రబాబు మొదట పులివెందులలో గొడవలు సృష్టించేందుకు ట్రైచేశారని, కుదరకపోవడంతో పుంగనూరులో టిడిపి కార్యకర్తలను రెచ్చగొట్టారన్నారు.రూట్ మ్యాప్ మార్చి గొడవలకు దిగారన్నారు. చివరకు పోలీసులపైనే దాడి చేశారని పోలీసులు చాలా సంయమనం పాటించడం వల్ల చంద్రబాబు ఆలోచన అమలు కాలేదన్నారు. పుంగనూరులో చంద్రబాబు వ్యవహరించిన తీరు సభ్యసమాజంలో బాధ్యత కలిగిన ఒక మనిషి కూడా వ్యవహరించడని, నేరప్రవృత్తి కలిగిన సినిమా విలన్ మాత్రమే అలా చేయగలడన్నారు. చంద్రబాబు ప్రాజెక్టుల సందర్శన చేయొచ్చని దానిని కాదనడం లేదని ప్రజలను రెచ్చగొట్టి హింసయుత సంఘటనలు జరిగేలా ఆలోచన చేయడాన్ని అందరూ వ్యతిరేకించాలన్నారు.వైయస్సార్ సిపి రిజెక్ట్ చేసిన వారిని తనతో తిప్పుకుని తానేదో విజయం సాధించానని గొప్పలు పోతుంటాడని ఎద్దేవా చేశారు. ప్రజలకు జ్ఞాపక శక్తి ఉండదని చంద్రబాబుకు అపారమైన నమ్మకమని తాము వదిలేసిన చెత్తను పోగేసుకుని తన విజయంగా చంద్రబాబు చెప్పుకుంటున్నాడని ఎద్దేవా చేశారు. చంద్రబాబు పదిమందితో కలసి ఎన్నికలకు వెళ్ళి ప్రజలలో అయోమయం సృష్టించి అధికారం పొందాలనే ఆలోచన చేస్తున్నాడన్నారు.పవన్ సీఎం సీటు స్వీకరించడానికి తాను సిద్ధంగా ఉన్నానంటున్నాడని, ఆయన ఎన్ని స్థానాల్లో పోటీ చేస్తాడో ధైర్యంగా ప్రకటించడగలడా అన్నారు. తన కుమారుడు లోకేష్ వల్ల కానందునే తాను పవన్ కల్యాణ్ కు మద్దతిస్తున్నాని చంద్రబాబైనా చెప్పాలన్నారు. పవన్ కల్యాణ్ ఏం చేస్తాడో ప్రజలకు క్లారిటీ ఇవ్వాలని కోరారు. చంద్రబాబైనా...పవన్ కల్యాణ్ అయినా రాజకీయాల్లో సీరియస్ గా చిత్తశుద్ధితో ఉండాలనే కోరుకుంటున్నామని అన్నారు. పవన్ కల్యాణ్ పార్టీకి 175 నియోజకవర్గాలలో అభ్యర్థులే లేరన్నారు.

# ఆయుష్మాన్ భారత్ లో అవకతవకలు

**తిరువనంతపురం, ఆగస్టు 17 :**

ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ పథకంలో భారీ అవకతవకలు జరిగాయి. కాగ్ విడుదల చేసిన నివేదిక ఇప్పుడు షాకింగ్ కు గురి చేస్తోంది. ఆయుష్మాన్ భారత్ స్కీమ్ కి సంబంధించి కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా మరో షాకింగ్ రిపోర్ట్ వచ్చింది. ఇందులో ఇప్పటికే మరణించిన 3,446 మంది రోగుల చికిత్స కోసం మొత్తం రూ.6.97 కోట్లు చెల్లించినట్లు తెలిపారు. ఈ రోగులందరూ చనిపోయినట్లు డేటాబేస్‌లో చూపినట్లు వెల్లడించింది. ఆయుష్మాన్ భారత్ పథకానికి సంబంధించి ఇలాంటి నివేదిక రావడం ఇదే మొదటిసారి కాదు.. ఇంతకు ముందు కూడా ఒకే మొబైల్ నంబర్‌లో 7.5 లక్షల మందికి పైగా రిజిస్టర్ అయ్యారని, ఆ నంబర్ కూడా చెల్లదని కాగ్ నివేదిక పేర్కొంది. ఆయుష్మాన్ భారత్-ప్రధాన్ మంత్రి జన్ ఆరోగ్య యోజన 2018 సంవత్సరంలో ప్రారంభించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రారంభించిన పేదలకు ఉచితంగా వైద్యం అందించడమే దీని ఉద్దేశం. అయితే రోగులు చనిపోయినా కూడా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు ఈ పథకం కింద డబ్బులు పొందడం గమనార్హం. డేటాబేస్ నుంచి వెల్లడి కాగ్ ఆయుష్మాన్ భారత్ యోజన డేటాబేస్ ఆడిట్ ప్రారంభించినప్పుడు అటువంటి అవకతవకలు గుర్తించారు. పథకం లావాదేవీ నిర్వహణ వ్యవస్థలో ఇప్పటికే చనిపోయినట్లు ప్రకటించబడిన రోగుల చికిత్స నిరంతరం కొనసాగుతుందని, డబ్బు వారి చికిత్స కోసం ఖర్చు చేయడం లేదు. అంటే, వేలాది మంది రోగులకు ఆయుష్మాన్ భారత్ పథకం కింద చికిత్స అందిస్తున్నట్లు చూపించారు. దేశవ్యాప్తంగా వివిధ ఆసుపత్రుల్లో మొత్తం 3,446 మంది రోగులు ఉండగా, వీరి చికిత్స కోసం రూ.6.97 కోట్లు ఆసుపత్రులకు చెల్లించారు. కేరళలో అటువంటి రోగుల గరిష్ట సంఖ్య ఇండియన్ ఎక్స్‌ప్రెస్ నివేదిక ప్రకారం.. కేరళలో అటువంటి రోగులు అత్యధిక సంఖ్యలో ఉన్నారు. చనిపోయినట్లు ప్రకటించినప్పటికీ చికిత్స పొందుతున్న మొత్తం 966 మంది రోగులు ఇక్కడ ఉన్నారు. వీరి చికిత్స నిమిత్తం రూ.2,60,09,723 ఆసుపత్రులకు చెల్లించారు. దీని తరువాత అటువంటి రోగులు మధ్యప్రదేశ్‌లో 403, ఛత్తీస్‌గఢ్‌లో 365 మంది గుర్తించారు. వీరి చికిత్సకు లక్షల రూపాయలు ఖర్చయ్యాయి. ప్రస్తుతం, పథకం కింద రూపొందించిన మార్గదర్శకాల ప్రకారం.. ఆసుపత్రిలో చేరడం, డిశ్చార్జ్ మధ్య రోగి మరణిస్తే, ఆడిట్ తర్వాత ఆసుపత్రికి చెల్లించబడుతుంది.2020 లో అటువంటి లోపాల గురించి నేషనల్ హెల్త్ అథారిటీ (ఔఊం)కి సమాచారం అందించబడింది అని అంఉ నివేదికలో కూడా తెలిపింది. కొన్ని నెలల తర్వాత వారి తరపున వ్యవస్థను రూపొందించాలని, సరిదిద్దినట్లు తెలిపారు. ఇచ్చిన తర్వాత చనిపోయినట్లు చూపబడిన వ్యక్తి చికిత్స కోసం నిధులు విడుదల చేయరు. అయితే, పథకం అనేక మంది లబ్ధిదారులు చికిత్స సమయంలో చనిపోయినట్లు చూపించారు. . సిస్టమ్‌లోని లోపాలు తొలగించ బడలేదని ఇది చూపిస్తుంది.

# లాటరీ పద్ధతిలో ఇళ్లు కేటాయింపు

**హైదరాబాద్, ఆగస్టు 17**


గ్రేటర్ హైదరాబాద్‌లో ఇండ్లు లేని పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సీఎం కేసీఆర్ ప్రకటించిన సంగతి తెలిసిందే. తాజాగా.. ఇండ్ల పంపిణీపై మంత్రి కేటీఆర్ నగర ప్రజలకు గుడ్‌న్యూస్ చెప్పారు. ఎప్పటి నుంచో ఊరిస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ కార్యక్రమాన్ని మరో వారం రోజుల్లో మె?దలు పెట్టాలని అధికారులను ఆదేశించారు.ప్రగతిభవన్‌లో కేటీఆర్ ఉన్నతస్థాయి సమీక్ష జరిపారు. మంత్రులు తలసాని శ్రీనివాస్‌యాదవ్, మహమూద్ అలీ, మల్లారెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, జీహెచ్‌ఎంసీ ఉన్నతాధికారులు ఆ సమీక్షలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ అధికారులకు పలు సూచనలు చేశారు. మురికివాడల్లో నివసిస్తున్న పేదల గుడిసెలు తొలగించి అక్కడ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను నిర్మించామని.. ఇప్పటికే 4,500 మంది లబ్ధిదారులకు ఇళ్లు అందజేసామని చెప్పారు. మరో 70 వేల ఇండ్లు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం వచ్చిన అప్లికేషన్ల ఆధారంగా ఇంటింటి సర్వే చేసి అర్హులను ఎంపిక చేస్తున్నామని మంత్రి చెప్పారు. ఈ ప్రక్రియ దాదాపు కొలిక్కి వచ్చిందనన్న కేటీఆర్.. ఇప్పటి వరకు లెక్కతేలిన అర్హుల పేర్లతో వారంలో లాటరీ తీసి లబ్ధిదారులను ఎంపిక చేయాలని జీహెచ్‌ఎంసీకి అధికారులకు సూచించారు.అయిదు నుంచి ఆరు దశల్లో అక్టోబరు నాటికి మొత్తం ఇళ్లను పేదలకు పంపిణీ చేయాలన్నారు. అర్హుల ఎంపికలో ఎలాంటి రాజకీయ ప్రమేయం లేకుండా చూడాలన్నారు. లాటరీ రోజునే లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు, ఇంటి తాళాలు ఇచ్చేట్లు విధానాన్ని రూపొందించాలన్నారు. సొంత స్థలంలో ఇళ్లు నిర్మించుకునే పేదలకు రూ.3 లక్షల ఆర్థికసాయం అందుతుందని, అర్హుల నుంచి గృహలక్ష్మి పథకానికి అప్లికేషన్లు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మంత్రి ప్రకటనతో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ఇళ్లులేని పేదలకు ఆశలు చిగురిస్తున్నాయి.

# గులాబీ గూటికి జగ్గారెడ్డి..?

**హైదరాబాద్, ఆగస్టు 17**

తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్దీ రాజకీయాల చాలా రసవత్తరంగా మారుతున్నాయి. ఎప్పుడు ఎటువైపు జంప్ చేస్తారో తెలియని పరిస్థితి కనిపిస్తోంది. కర్ణాటక ఎన్నికల్లో గెలిచిన ఊపుతో తెలంగాణలో కూడా అధికారంలో వస్తున్నామని జోష్ మీద ఉన్న కాంగ్రెస్‌కు పెద్ద జలక్ తగలనుందని తెలుస్తోంది. ఆ నియోజక వర్గంలో ఎన్ని ఎదురు దెబ్బలు తగులుతున్నా ప్రత్యర్థులను చిత్తు చేస్తూ గెలుస్తున్న ఓ ఎమ్మెల్యే పార్టీ మారుతున్నట్టు సంకేతాలు బలంగా వినిపిస్తున్నాయి. ఆయన కాంగ్రెస్‌కు హ్యాండ్ ఇచ్చి కారు ఎక్కేస్తున్నారని పొలిటికల్ సర్కిల్‌లో బలంగా టాక్ నడుస్తోంది. దీనికి డేట్ కూడా ఫిక్స్ చేశారని సమాచారం. చాలా కాలంగా పీసీసీ చీఫ్ రేవంత్ వైఖరిపై తీవ్ర ఆగ్రహంతో ఉన్న ఆ ఎమ్మెల్యే గులాబీ నేతలతో చాలా సఖ్యతగా ఉంటున్నారు. చాలా పనులు చేయించుకుంటున్నారు. ఈ మధ్య జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో సొంత పార్టీ నేతలతో కంటే అధికార పార్టీ నేతలతోనే ఆయన ఎక్కువ గడిపినట్టు సహచరులు చెప్పుకుంటున్నారు. దీంతో ఆయన పార్టీ మార్పు ఖాయమనే సంకేతాలు బలంగా వినిపిస్తున్నాయి. తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి సదరు ఎమ్మెల్యే అసంతృప్తి స్వరం వినిపిస్తున్నారు. చాలా సందర్భాల్లో నేరుగా రేవంత్ రెడ్డిని టార్గెట్ చేశారు. అధినాయకత్వానికి కూడా ఫిర్యాదులు చేశారు. డబ్బులకు ఆ సీట్ కొనుకున్నారని కామెంట్స్ కూడా చేశారు. ఇలాంటి అసంతృప్త నేతలు ఎన్ని కామెంట్స్ చేస్తున్నా అధినాయకత్వం మాత్రం రేవంత్‌కే సపోర్ట్ చేస్తుందన్నది ఆ ఎమ్మెల్యే చేస్తున్న ఆరోపణ. అందుకే ఈ మధ్య కాలంలో పార్టీలో యాక్టివ్‌గా ఉండటం లేదని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న టైంలో ఓ నిర్ణయం తీసుకోవాలని భావిస్తున్నారట అందుకే పార్టీ మారాలన్న డెసిషన్‌కు వచ్చినట్టు చెప్పుకుంటున్నారు. 19 లేదా 20వ తేదీన కేసీఆర్ సమక్షంలో పార్టీలో చేరబోతున్నారని గట్టిగా టాక్ వినిపిస్తోంది.

## రాజగోపురం నిర్మాణం కోసం విరాళం



**కౌతాళం**

మండల పరిధిలోని ఉరుకుందలో వెలసిన శ్రీ నరసింహ ఈరన్నస్వామి దేవస్థాన రాజగోపురం నిర్మాణం కొరకు రాయచూరు వాస్తవ్యులు కుంటనహల్ విజయ్ కుమార్ మరియు కుటుంబ సభ్యులు రూ. 1.00, 100 మరియు కర్నూల్ వాస్తవ్యులు రామచంద్ర గౌడ్ వారి కుటుంబ సభ్యులు 1.01,121 గురువారం విరాళంగా అందజేశారు. దాతలకు దేవస్థాన ఆలయ అధికారులు శ్రీ స్వామి దర్శనం, స్వామివారి శేష వస్త్రాము, లడ్డూ ప్రసాదాలు, ఆశీర్వాదాలు కల్పించి, బాండు పేపర్, పూలమాలతో సత్కరించారు.

## పేరుకు మాత్రమే స్వచ్ఛభారత్



స్వచ్ఛభారత్ పేరుతో హంగామా చేయడమే గాని శుభ్రత విషయంలో అధికారులకు ఏ పట్టింపు లేదని తేలిపోయింది. బ్రాహ్మణ కొట్కూర్ మేజర్ గ్రామపంచాయతీకి తరలించేందుకు వాహనాలు ఉన్నా,పారిశుద్ధకార్మికులు ఉన్న, వారికి సకాలంలో వేతనాలు చెల్లించకపోవడం వల్ల వారి విధులకు రావడం లేదు.దీనివలన గ్రామంలో ఎక్కడ పడితే అక్కడ చెత్తంతా పడేస్తున్నారు. ఆ చెత్త నుంచి వచ్చే దుర్గందాన్ని భరించలేకపోతున్నారు. వర్షాలకు ఆ చెత్తంతా కుళ్లిపోయి మరింత దుర్బంధం వస్తుంది. విష పురుగులు సంచరించే అవకాశాలు ఉన్నాయి. గ్రామంలో గత ప్రభుత్వం డబ్బు యాడను ఏర్పాటు చేశారు. అక్కడ ఆ పొడిచెత్త, తడి చెత్త,రీసైక్లింగ్ చేస్తారు. ఇప్పుడు వైసీపీ ప్రభుత్వం వచ్చాక చెత్తను డంపింగ్ యార్డ్ కు తరలించకుండా చెత్తను కాల్చి బూడిది చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకుంటే గ్రామం రోగాల బారి నుండి సుభిక్షితంగా ఉంటుందని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

## వాటర్ ప్లాంట్ కు అప్పుడే గ్రహణం పట్టింది



**నంద్యాల**

నందికొట్కూరు మండలం బ్రాహ్మణ కొట్కూరు గ్రామం ప్రభుత్వ హైస్కూల్లో నాడు నేడు నిధుల కింద శుద్ధ జలం అందించేందుకు ఆర్వో ప్లాంటును ప్రభుత్వము ఏర్పాటు చేసింది. వైసీపీ సర్కార్ వచ్చిన తర్వాత ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు నాడు నేడు పథకం అమలు చేసింది.దీంతో శుద్ధ జల ప్లాంటు చెడిపోయి. పనిచేయడం లేదు విద్యార్థులు కోళాయిల ద్వారా వచ్చే నీటిని వినియోగిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలో శుద్ధ జల ప్లాంట్ నిర్వహణ బాధ్యత హెచ్,ఎం లదే. శుద్ధ జల ప్లాంట్ చెడిపోతే ఆన్ లైన్ లో సంబంధిత విభాగానికి ఫిర్యాదు చేయవలసి ఉంటుంది. ఫిర్యాదు ఆధారంగా కంపెనీల ప్రతినిధులు వచ్చి శుద్ధ జల ప్లాంట్ పనిచేసేలా చూడాల్సిన బాధ్యత ఉంది. చోద్యం చూస్తున్న విద్యాశాఖ అధికారులు విద్యార్థులకు తప్పని తాగునీటి కష్టాలు లక్షల రూపాయల నిధులు వృధా అయ్యాయని విమర్శలు వినిపిస్తున్నాయి.

## రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

**హైదరాబాద్**

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఎస్టీ వర్గీకరణ చేస్తామంటూ టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షుడు శరత్ నాయక్ ఖండించారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల వద్ద రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు.పోలీసులు దిష్టిబొమ్మను అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా శరత్ నాయక్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ఎస్టి వర్గీకరణ చేస్తా అనడం గిరిజన్ లో చిచ్చు పెట్టి లేనిపోని రాజకీయాలకు తెరలేపుతున్న రేవంత్ రెడ్డిని తెలంగాణలో తిరగనివ్వమని హెచ్చరించారు.కాంగ్రెస్ అధిష్టానం దీన్ని గ్రహించి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను వెనక్కు తీసుకునే విదంగా మందలియ్యాలి అని కోరారు.లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ కి గిరిజనుల ఓట్లు తగ్గుతాయని హెచ్చరించారు.రేవంత్ రెడ్డి గిరిజనులకు క్షమాపణ చెప్పకుంటే త్వరలో గాంధీ భవనం ముట్టడిస్తామని హెచ్చరించారు.

# 50 రోజులలోదొరికిన మూడు చిరుతలు

### ఆపరేషన్ చిరుత సక్సెస్

**తిరుమల, ఆగస్టు 17:**

తిరుమలలో నడక మార్గంలో ఏర్పాటు చేసిన బోనులో మరో చిరుత చిక్కింది. గత వారం తిరుమల మెట్ల మార్గంలో తల్లిదండ్రులతో కలిసి వెళుతున్న లక్షిత అనే చిన్నారిని చిరుత చంపేసింది. దీంతో టీటీడీ ఆపరేషన్ చిరుత పేరుతో చిరుతల్ని బంధించే కార్యక్రమాన్ని చేపట్టింది. తిరుమలలో చిరుతల సంచారంతో గత కొన్ని రోజుల నుంచి భయాందోళన నెలకొన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో తిరుమలలో బోనులో మరో చిరుత చిక్కింది. ఇటీవల ఓ చిరుత చిక్కగా.. తాజాగా, గురువారం ఉదయం మరో చిరుత బోనులో చిక్కింది. నామాలగవి దగ్గర చిరుతను అధికారులు బంధించారు. రెండు నెలల్లో మూడు చిరుతలను ఫారెస్ట్ అధికారులు పట్టుకున్నారు. 4 రోజుల కింద ఒకటి.. ఇవాళ మరో చిరుత చిక్కడంతో కొంత ఉపశమనం లభించినప్పటికీ.. ఇంకా 2-3 చిరుతలు నడకమార్గంలో సంచరిస్తున్నట్లు అధికారులు పేర్కొం టున్నారు.4 రోజుల కిందట నరసింహ స్వామి ఆలయం దగ్గర్లోనే ఏర్పాటు చేసిన బోనుకు చిరుత చిక్కింది. మిగతా వాటిని కూడా బంధించి మరోచోట వదిలిపెట్టేందుకు ఆపరేషన్ చిరుత కొనసాగించారు.. ఈ క్రమంలోనే 3 చోట్ల బోన్లు ఏర్పాటు చేస్తే ఇవాళ మళ్లీ ఓ చిరుత చిక్కినట్లు అధికారులు తెలిపారు. అధికారులు మొత్తం 3 చోట్ల ట్రాప్‌లు పెట్టగా.. నరసింహస్వామి ఆలయ సమీపంలో ఒకటి ఏర్పాటు చేశారు. మోకాలి మిట్ట దగ్గర మరో ట్రాప్, మొదటి ఘాట్‌రోడ్డు 35వ మలుపు దగ్గర కూడా ఒక బోన్ ఏర్పాటు చేశారు. ఈ ఆపరేషన్ సత్ఫలితాన్నిచ్చి మరో చిరుత చిక్కింది. తిరుమల అలిపిరి మార్గంలో 7వ మైలు శ్రీలక్ష్మి నరసింహస్వామి ఆలయం సమీపంలో ఇటీవల నెల్లూరు జిల్లాకు చెందిన చిన్నారి లక్షితను చిరుత బలితీసుకుంది. దీంతో అలర్టయిన తిరుమల తిరుపతి దేవస్థానం.. మెట్ల మార్గంలో ఆంక్షలను కూడా విధించింది. చిన్నారులకు మధ్యాహ్నం నుంచి మెట్ల మార్గంలో ప్రవేశాన్ని నిషేధించింది. అంతేకాకుండా భక్తులకు కర్రలను కూడా అందజేస్తోంది. అయితే, చిన్నారి ఘటన తరువాత తిరుమలకొండపై ఓ చిరుత బోనుకు చిక్కగా.. నామాలగవి ప్రాంతంలో మరో చిరుత సంచరించడం, ఈ క్రమంలోనే మెట్ల మార్గంలో ఎలుగుబంటి కనపడటం కలకలం రేపింది.దీంతో తిరుమల తిరుపతి దేవస్థానం.. భక్తుల రక్షణ కోసం పలు కీలక చర్యలు తీసుకుంటోంది. సిబ్బందిని మోహరించడంతోపాటు, భక్తులకు కర్రలు పంపిణీ చేయడం, చిరుతలను పట్టుకునేందుకు చర్యలు తీసుకుంటోంది .ఇటీవల బోనులో చిక్కిన చిరుత.. కాగా దొరికిన చిరుతల్లో చిన్నారిని చంపేసినది ఏది అనేది ఇప్పుడు తేలాల్సి ఉంది. సోమవారం బోనులో పడిన చిరుత ఐదారేళ్ల వయసు ఉంటుందంటున్నారు. గురువారం దొరికింది కూడా పెద్దదే అంటున్నారు. ఈ చిరుతను కూడా తిరుపతిలోని ఎస్వీ జూకి తీసుకువెళ్తారు. ఈలోపు చిరుతల పాదముద్రలు.. మిగతా రిపోర్టుల ఆధారంగా పాపను చంపింది ఏది అనేది తేలుస్తారు..

# కౌన్సెలింగ్ తర్వాతే క్లాసులు...

**హైదరాబాద్, ఆగస్టు 17:**

ఉన్నత విద్యాసంస్థల్లో విద్యార్థుల బలవన్మరణాలను కట్టడిచేసేందుకు కేంద్ర విద్యాశాఖ చర్యలకు పూనుకుంది. ఇంజనీరింగ్, మెడికల్.. ఇతర ఉన్నత విద్యాసంస్థల్లో విద్యార్థుల మానసిక ఒత్తిడిపై ప్రత్యేక దృష్టి పెట్టనుంది. అందులో భాగంగా కాలేజీలకు కొత్తగా వెళ్లే విద్యార్థులకు అక్కడి విద్యా విధానం, వాతావరణం, ఎదురయ్యే సమస్యలు, వాటిని అధిగమించే విధానంపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కౌన్సెలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని విద్యాశాఖ పేర్కొంది. ఈ మేరకు దేశంలోని అన్ని ఐఐటీలు, ఎన్ఐటీలు, ఐఐఎంలు, కేంద్రీయ యూనివర్సిటీలు, ఐఐఎస్ఈఆర్, ఆల్ ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ (ఎయిమ్స్)లను ఆదేశించింది.ఆయా సంస్థల్లో 2018 నుంచి 2022 వరకు జరిగిన విద్యార్థుల ఆత్మహత్యలు, అందుకు దారి తీసిన కారణాలపై కేంద్రం అధ్యయనం చేసిన సంగతి తెలిసిందే. గత ఐదేళ్లలో ఐఐటీల్లో 32 మంది విద్యార్థులు, ఎన్ఐటీల్లో 21 మంది విద్యార్థులు, సెంట్రల్ వర్సిటీల్లో 20 మంది విద్యార్థులు, ఎయిమ్స్ సంస్థల్లో 11 మంది విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడ్డారు. జాతీయ స్థాయిలో పోటీని తట్టుకుని సీట్లు తెచ్చుకున్న విద్యార్థులు.. తీరా సీట్లు పొందిన తర్వాత అక్కడ చదువుల్లో మానసిక ఒత్తిడి ఇతర కారణాల రీత్యా డిప్రెషన్‌లోకి వెళ్లి దారుణ నిర్ణయాలు తీసుకుంటున్నారు.ప్రతీ రాష్ట్రంలోనూ ఇంటర్మీడియెట్ వరకు బట్టీ విధానంలోనే విద్యాబోధన సాగుతోందని నిపుణులు అంటున్నారు. జేఈఈ మెయిన్స్, అడ్వాన్స్‌డ్, నీట్ కోసం కోచింగ్ కేంద్రాలు కూడా తమదైన విధానంలో బట్టీ పద్ధతిలోనే బోధన చేస్తున్నట్లు తెలిపారు. దీంతో ఇంజనీరింగ్‌లో చేరిన తర్వాత ఇదే పద్ధతి అక్కడ ఉండకపోవడం సమస్యకు మూలకారణంగా చెబుతున్నారు. గణితం, ఫిజిక్స్ ప్రామాణికంగా ఉండే సబ్జెక్టుల్లోనే విద్యార్థులు వెనుకబడుతున్నారు. ఇక బట్టీ విధానంలో వచ్చిన విద్యార్థులు ఈ సబ్జెక్టుల్లో గందరగోళానికి గురవ ుతున్నారు. తాజాగా 'జోసా' కౌన్సెలింగ్ పూర్తవగా మరికొద్ది రోజుల్లో ఎన్ఐటీలు, ఐఐటీల్లో క్లాసులు మొదలవనున్నాయి. క్లాసులు ప్రారంభానికి ముందే ప్రతీ బ్రాంచీలోని విద్యార్థుల్లో ఉత్తేజాన్ని, మనోధైర్యాన్ని కల్పించేలా కౌన్సెలింగ్ నిర్వహించాలి. ప్రతీ విద్యార్థి వ్యక్తిగత, కుటుంబ వివరాలు సేకరించి కొన్ని రోజులు విద్యార్థులను గమనించాలి. వాళు ్ల ధైర్యం కోల్పోతున్నట్టు గుర్తించిన వెంటనే ప్రత్యేక పద్ధతిలో కౌన్సెలింగ్ చేయాలి. ఈ మేరకు అన్ని కాలేజీలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కేంద్ర విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది

## పొంగులేటి ముఖ్య అనుచరుడు తెల్లం వెంకట్రావ్ కాంగ్రెస్ పార్టీకి షాక్

**ప్రభుత్వ విప్ రేగా కాంతారావు సమక్షంలో బిఆర్ఎస్ లో చేరిక**

**హైదరాబాద్ /ఖమ్మం**



కాంగ్రెస్ నేత మాజీ ఎంపీ, పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ముఖ్య అనుచరుడు అయిన తెల్లం వెంకట్రావ్ కాంగ్రెస్ పార్టీకి షాకిచ్చారు. నిన్న మొన్నటి వరకు పొంగులేటితో నడుస్తూ కాంగ్రెస్ పార్టీలో కొనసాగిన ఆయన.. అంతర్గత విబేధాలతో కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్‌లో చేరారు. మంత్రులు కేటీఆర్, పువ్వాడ అజయ్ కుమార్, బీఆర్ఎస్ భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు సమక్షంలో హైదరాబాద్‌లో తన అనుచరులతో కలిసి ఆయన గులాబీ కండువా కప్పుకున్నారు. భద్రాచలం, పినపాక, ఇల్లందు, అశ్వరావుపేట, కొత్తగూడెం నియోజకవర్గాల నుంచి కూడా పలువురు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్‌ను నమ్ముకుంటే కుక్కతోక పట్టుకుని గోదారి ఈదినట్లేనని వ్యాఖ్యానిం చారు. కాంగ్రెస్ స్వభావం తెలుసుకోవ డానికి తెల్లం వెంకట్రావుకు నెలకంటే ఎక్కువ సమయం పట్టలేదని అన్నారు. తెల్లం వెంకట్రావు 2014లో మహబూ బాబాద్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీచేసి ఓడిపోయారు. ఆయన అనంతరం బీఆర్ఎస్‌లో చేరారు. అప్పటి నుంచి బీఆర్ఎస్ భద్రాచలం భద్రాచలం నియోజకవర్గ ఇన్‌చార్జిగా బాధ్యతలు నిర్వర్తించారు. 2018 సాధారణ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. కొన్నినెలల నుంచి పొంగులేటితో కలిసి తన రాజకీయ ప్రయాణాన్ని కొనసాగించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన నాటి నుంచి అక్కడి నేతల వ్యవహారశైలితో తెల్లం ఇబ్బందిపడ్డారని తెలుస్తున్నది. తన రాజకీయ భవిష్యత్తుపై పొంగులేటి ఎలాంటి స్పష్టత ఇవ్వలేదని, పార్టీ వ్యవహారాల్లో తనకు స్థానం కల్పించకపోవడం, పార్టీ ఒంటెద్దుపోకడలు అనుసరించడం వంటి కారణాలతో తెల్లం వెంకట్రావు పార్టీని వీడుతున్నట్లు సమాచారం. కాంగ్రెస్‌లో చేరిన కొద్ది రోజుల్లోనే పొంగులేటి ముఖ్య అనుచరుడు పార్టీని వీడడం ప్రస్తుతం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో చర్చనీయాం శమైంది. తెల్లం వెంకట్రావ్ కాంగ్రెస్ పార్టీని వీడడం పొంగులేటికి అపప్రధ అని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

## గురుకుల పాఠశాలలపై మానవ హక్కుల సంఘానికి పిర్యాదు

**హైదరాబాద్**

మహాత్మ జ్యోతి బా పూలే గురుకుల పాఠశాలలను కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం లోని రైసుమిల్లుల మధ్య ఏర్పాటు చేసి విద్యార్థుల ఆరోగ్యాలతో చెలగాటం ఆడుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ తెలుగు నాడు స్టూడెంట్ ఫెడరేషన్(టిఎన్ఎస్ఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు రవీందర్ తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ లో ఫిర్యాదు చేశారు. హుస్నాబాద్ నియోజకవర్గం, సైదాపూర్ మండలలకి చెందిన మహాత్మ జ్యోతి బా పూలే గురుకుల పాఠశాలను హుజురాబాద్ నియోజకవర్గం లోని రైసు మిల్లుల మధ్య ఏర్పాటు చేయడంతో విద్యార్థులకు దీర్ఘకాల శ్వాసకోశ సమస్యలు తలెత్తుతున్నాయని వెంటనే ఈ పాఠశాలలను వేరే చోటికి మార్చి విద్యార్థుల ఆరోగ్యాలను కాపాడాలని గత సంవత్సర కాలంగా అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోకుండా అద్దె భవనాల యాజమాన్యాలతో కుమ్మక్కై విద్యార్థుల జీవితాలను గాలికి వదిలేసారని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రవీందర్ ఆరోపించారు. మహాత్మ జ్యోతి బా పూలే గురుకుల పాఠశాలల యాజమాన్యం మరియు పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులపై తగిన చర్యలు తీసుకొని పాఠశాలలను వేరే చోటికి తరలించి విద్యార్థుల జీవితాలను కాపాడాలని రవీందర్ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ లో ఫిర్యాదు చేసినట్టు తెలియజేశారు.

## ఎడ్లబండిలోనే గిరిజన యువతికి ప్రసవం

**అదిలాబాద్**



అదిలాబాద్ జిల్లా బజార్హత్నూర్ మండలం ఉమార్ద గ్రామానికీ చెందిన నిండు గర్భిణీకు ప్రసవ వేదన తో నరకం ఎదురయింది. గురువారం ఆర్ధ రాత్రి పురిటినొప్పులతో బాధపడుతూ ఉమార్ద గ్రామానికీ చెందిన జుగ్నాక్ కవిత అనే గిరిజన మహిళ, ఆసుపత్రికి వెళ్లే క్రమంలో ఎడ్లబండిలోనే ప్రసవించింది. ఉమార్ద గ్రామానికీ రోడ్డు లేకపోవడంతో వాహనాలు వెళ్లలేని పరిస్థితి వుంది. దీంతో గత్యంతరం లేక ఎడ్లబండిలోనే గర్భిణీని తీసుకుని ఆసుపత్రికి బయలుదేరారు కుటుంబ సభ్యులు. చిమ్మ చీకటిలో, రాళ్లురప్పల రహదారిపై ఎడ్లబండిలో ప్రయాణిస్తు మార్గమధ్యలోనే పండంటి బాబు కు జన్మనిచ్చింది. చిమ్మ చీకటిలో ఎడ్లబండిలోనే కొన్ని గంటల పాటు ప్రయాణించి బజార్హత్నూర్ ఆసుపత్రికి బాలింత,శిశువు చేరారు. తల్లి, బిడ్డలు క్షేమంగా వున్నారు. , బజార్హత్నూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

## త్వరలో 5500 టీచర్ల పోస్టులు భర్తీ

**హైదరాబాద్, ఆగస్టు 17**

తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల సమయం దగ్గర పడటం తో రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రం లో ఖాళీగా వున్న ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసుకుంటూ వస్తుంది. దాదాపు అన్ని శాఖలలో ఉద్యోగ నియామకాల ప్రక్రియ మొదలు పెట్టి దాదాపు పూర్తి చేసుకుంటూ వస్తుంది.పాఠశాల స్థాయిలో ఉపాధ్యాయ నియామకాలు ఇంకా పెండింగ్ లో వున్నాయి. అయితే రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో కొత్తగా 5,500 వరకు ఉపాధ్యాయ ఖాళీలనే భర్తీ చేయాలని ప్రభుత్వం ప్రాథమికంగా ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తుంది.విద్యార్థుల సంఖ్య కు అనుగుణంగా దాదాపు 5,000 మంది ఉపాధ్యాయులను ఆయా పాఠశాలల్లో సర్దుబాటు చేశాక ఈ అంచనాకు వచ్చినట్లు సమాచారం. జులై 7న 'మనఊరు–మనబడి'పై జరిగిన మంత్రివర్గ ఉపసంఘం సమావేశం సందర్భంగా 9,370 ఉపాధ్యాయ ఖాళీలను టీచర్స్ రిక్రూట్‌మెంట్ టెస్ట్(టీఆర్‌టీ) ద్వారా భర్తీ చేయాల్సి ఉందని విద్యా శాఖ ప్రతిపాదించింది.,అయిదు వేల మంది మిగులు ఉపాధ్యాయులను ఆయా పాఠశాలలో సర్దుబాటు చేశాక కూడా నియామకాలు పూర్తయ్యే వరకు 13,684 మంది విద్యా వాలంటీర్ల అవసరం ఉందని విద్యాశాఖ తెలిపింది..ఆ తరువాత పూర్తిస్థాయి లో కసరత్తు చేశాక దాదాపు 5,500 వరకు కొత్త నియామకాలు జరపాల్సి ఉంటుందనే నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం.దీనితో దాదాపు నాలుగు వేల పోస్టుల కు కోత పడినట్లు తెలుస్తుంది..ఉపాధ్యాయ నియామక ప్రక్రియ లో భాగంగా పాఠశాల విద్యా శాఖ ఆగస్టు 1 వ తేదీన టీచర్ ఎలిజిబులిటీ టెస్ట్ నోటిఫికేషన్ విడుదల చేసింది.ఆ నోటిఫికేషన్ లో సెప్టెంబరు 15న టెట్ నిర్వహించి, సెప్టెంబర్ 27 న ఫలితాలు వెల్లడి చేయనున్నట్లు తెలిపింది. ఆ పరీక్ష ఫలితాల వెల్లడి తర్వాత టీఆర్‌టీ నోటిఫికేషన్ జారీ చేసే అవకాశమున్నట్లు సమాచారం.కొత్తగా చేపట్టే ఉపాధ్యాయ నియామకాలకు కనీసం ఆరు నెలల సమయం పడుతుంది. అంటే సెప్టెంబరు నెలాఖరులో నోటిఫికేషన్ జారీ చేసినా కూడా కొత్త ఉపాధ్యాయులు వచ్చే విద్యా సంవత్సరం లోనే చేరనున్నట్లు తెలుస్తుంది.

## భక్తుల మనో భావాలు దెబ్బతింటున్నాయి

**తిరుమల, ఆగస్టు 17**

శ్రీ వారి భక్తులు మనోభావాలు దెబ్బ తీసేలా టీటీడీ నిర్ణయాలు ఉన్నాయని మండిపడ్డారు బీజేపీ నేత భానుప్రకాశ్ రెడ్డి. ఇవాళ ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఎర్ర చందనం స్మగ్లర్ల కారణంగా చిరుతలు ఊరికి సమీపంలో లోకి వస్తున్నాయని ఆయన అన్నారు. అడవిలో ఎర్రచందనం నరికే వారు పెరిగిపోయారని, కర్ర, పులి అంటూ భక్తులు భయపడుతున్నారని ఆయన ధ్వజమెత్తారు. నడకదారిలో భద్రత కల్పించాల్సిన బాధ్యత టీటీడీ పై ఉందన్నారు భానుప్రకాశ్ రెడ్డి. ఒకటిన్నర నెల వ్యవధిలో ఏమి చర్యలు తీసుకున్నారని, ఫారెస్ట్ అధికారులు ఎంత బడ్జెట్ అడిగారు, ఎంత ఇచ్చారో తెలియదన్నారు.ఫారెస్ట్ అధికారులకు, టీటీడీ కి మధ్య సమన్వయం లేదన్న భాను ప్రకాశ్ రెడ్డి.. మంత్రులు, ముఖ్య మంత్రి ఎందుకు స్పందించలేదన్నారు. కౌశిక్ ఘటన తర్వాత కట్టుదిట్టమైన చర్యలు తీసుకుని ఉంటే ఈ సంఘటన జరిగేది కాదని ఆయన మండిపడ్డారు. ఎర్ర చందనం స్మగ్లర్లు అదుపు చేస్తే చాలా మంది అధికారపార్టీ నాయకుల పేర్లు బయటకు వస్తాయని, వేలకోట్ల రూపాయలు కొంత మంది అధికారులు, నాయకులకు వెళ్ళాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తిరుమల ఘటనపై ఎందుకు మౌనంగా ఉందని ఆయన ప్రశ్నించారు. న్యాయ విచారణకు ఆదేశిస్తే నాయకులు, అధికారుల ప్రమేయం బయటకు వస్తుందని ఆయన వ్యాఖ్యానించారు.

## ఎలుగుబంటి సంచారం

**అనంతపురం**



కళ్యాణదుర్గం మండలంలో ఎలుగుబంటి సంచారం కలకలం రేపుతోంది. దురద కుంటలో కూండ్ల రమేష్ వ్యవసాయ పొలంలోని మొక్కజొన్న తోటలో ఎలుగుబంటి కనిపించింది. గురువారం ఉదయం పొలంలోకి వెళ్లిన కూలీలకు ఎలుగుబంటి కంటబడింది. ఎలుగుబంటిని చూసిన మహిళలు భయాందోళనలతో పరుగులు తీశారు. రైతులు గట్టిగా కేకలు పెడుతూ ఎలుగుబంటిని సమీప కొండల్లోకి తరిమారు.

# గులాబీ గూటికి పొంగులేటి అనుచరులు

**ఖమ్మం, ఆగస్టు 17:**

ఖమ్మం జిల్లా నుంచి కాంగ్రెస్‌లో చేరిన పొంగులేటి శ్రీనివాసరెడ్డికి అనుచరులు షాకిస్తున్నారు. ఒక్కొక్కరుగా తిరిగి బీఆర్ఎస్ పార్టీలోకి వెళ్లిపోతున్నారు. తాజాగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనుంగు అనుచరుడు, భద్రాచలం నియోజక వర్గంలో తాను పార్టీలో చేరక ముందే అభ్యర్థిగా ప్రకటించేసిన తెల్లం వెంకట్రావు పార్టీ మారేందుకు సిద్ధమయ్యారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీలో పొంగులేటితో పాటు రాహుల్ సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. 2014 నుంచి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దిశా నిర్దేశంలో నడిచిన ఆయన షాక్ ఇచ్చి బీఆర్ఎస్ పార్టీలో చేరనున్నారు. 2018లో బీఆర్ఎస్ నుంచి భద్రాచలం ఎమ్మెల్యేగా తెల్లం వెంకటరావు పోటీ చేశారు. కానీ కాంగ్రెస్ అభ్యర్థి పొదెం వీరయ్య చేతిలో పరాజయం పాలయ్యారు. పొంగులేటినే గత ఎన్నికల్లో టిక్కెట్ ఇప్పించడంతో ఈ సారి ఆయన పార్టీలో లేకపోతే టిక్కెట్ రాదేమోనన్న ఉద్దేశంతో పొంగులేటి వెంట నడిచారు. తను ఏ పార్టీలో చేరిన తన అనుచరులందరికీ టిక్కెట్లు ఇప్పిస్తానని ఆయన చెబుతూ వస్తున్నారు. అయితే కాంగ్రెస్ లో చేరిన తర్వాత అందరికీ టిక్కెట్లు ఇప్పించడం కష్టంగా మారింది. భద్రాచలం నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే ఉండటంతో తనకు మళ్లీ అవకాశం రాదని తెల్లం వెంకట్రావు ఫీలయ్యారు. అదే సమయంలో బిఆర్ఎస్ కీలక నేతలు వెంకట్రావును సంప్రదించారు. దీంతో ఆయన పార్టీ మారిపోవాలని నిర్ణయించుకున్నారు. పొంగులేటి శ్రీనివాస్? రెడ్డి కాంగ్రెస్ లో చేరిన తర్వాత కాంగ్రెస్ లో నేతల మధ్య అసంతృప్తి పెరుగుతోంది. ఇటీవల రాష్ట్ర కాంగ్రెస్? ప్రచార కమిటీ కో చైర్మన్? గా పొంగులేటి నియమితులయ్యారు. నిజానికి కాంగ్రెస్ లో చేరే ముందే పలు నియోజకవర్గాలకు పొంగులేటి అభ్యర్థుల్ని ప్రకటించారు. అలా ప్రకటించిన చోట్ల టిక్కెట్లు కేటాయించలేరు. అశ్వారావుపేట అభ్యర్థిగా జారే ఆదినారాయణను పొంగులేటి ప్రకటించారు. కానీ అకక్కడ కాంగ్రెస్‌లో తాటి వెంకటేశ్వర్లు ఉన్నా?. పొంగులేటి 2014లో వైసీపీ తరపున ఖమ్మం ఎంపీగా గెలిచిన సమయంలో వైసీపీ తరపున అశ్వారావుపేట నుంచి తాటి వెంకటేశ్వర్లు ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ఆ తర్వాత పొంగులేటి వెంట టీఆర్ఎస్?లో చేరారు. 2018 ఎన్నికల్లో ఆ పార్టీ తరపున పోటీచేసి ఓడిపోయారు. అక్కడ టీడీపీ తరపున గెలిచిన మెచ్చా నాగేశ్వరరావు ఆ తర్వాత బీఆర్ఎస్? లో చేరగా, తనకు పార్టీలో ప్రాధాన్యత లేదంటూ గతేడాది తాటి వెంకటేశ్వర్లు కాంగ్రెస్‌లోలో చేరారు. బీఆర్ఎస్‌లో ఉన్నప్పటి నుంచే పొంగులేటిని విభేదించి ఆయనకు దూరంగా ఉన్నారు. దీంతో తన వర్గం అభ్యర్థిగా జారే ఆదినారాయణను పొంగులేటి ప్రకటించారు. ఆ తర్వాత పరిణామాల్లో ఆయన కూడా కాంగ్రెస్? లో చేరారు. అయినా గత విభేదాల దృష్ట్యా తాటిని పొంగులేటి దూరం పెడ్తున్నారన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇక సత్తుపల్లి లీడర్? డాక్టర్? మట్టా దయానంద్ పరిస్థితి కూడా దాదాపు ఇలాగే ఉంది. 2014లో సత్తుపల్లిలో వైసీపీ తరపున పోటీ చేసి, కొద్ది ఓట్ల తేడాతో సంద్రపై ఓడిపోయారు. తర్వాత పొంగులేటి వెంట అప్పటి టీఆర్ఎస్? చేరారు. 2018లో టీఆర్ఎస్? తరపున టికెట్ ఆశించినా దక్కలేదు. కొద్ది నెలల క్రితం పొంగులేటితో విభేదించి, ఆయన కంటే ముందుగానే దయానంద్? కాంగ్రెస్ లో చేరారు. సత్తుపల్లి పర్యటనకు రెండ్రోజుల ముందు కూడా పొంగులేటిని దయానంద్? కలిసి సన్మానించారని, అయినా కావాలనే పొంగులేటి దూరం పెట్టారని ఆయన అనుచరులు చెబుతున్నారు. దీనిపై 8 ప్రశ్నలతో సోషల్? మీడియాతో పోస్టింగులు పెట్టారు. అటు పొంగులేటి అనుచరులు.. ఇటు కాంగ్రెస్ నేతలు కూడా... ఉక్కపోతకు గురి అవుతూండటంతో.. ఖమ్మం కాంగ్రెస్‌లో ఏం జరుగుతుందా అన్న చర్చ ప్రారంభమయింది.

# టిక్కెట్ కోసం 50 వేలతో పాటు దరఖాస్తు

**హైదరాబాద్, ఆగస్టు 17:**

తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు రెడీ అవుతోంది. అభ్యర్థుల ఎంపికపై తొలి జాబితా రెడీ అయిపోయిందని ప్రచారం జరుగుతోంది. కానీ కొత్తగా అభ్యర్థుల కోసం దరఖాస్తులు తీసుకోవాలని నిర్ణయిచింది. దరఖాస్తు ధరను రూ. యాభై వేలుగా నిర్ణయించారు. ఈ మొత్తం కట్టి సీటు కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. అయితే రిజర్వుడు నియోజకవర్గాల్లో దరఖాస్తు చేసుకోవాలనుకునేవారు మాత్రం రూపాయి కూడా కట్టాల్సిన అవసరం లేదు. అలాగే.. బీసీ నేతలు మాత్రం రూ. పాతిక వేలు కడితే సరిపోతుంది. అలా ఎంత మంది అయినా దరఖాస్తు చేసుకోవచ్చు. ఖచ్?చతంగా దరఖాస్తు చేసుకున్న వారికే టిక్కెట్ల పరిశీలన ఉంటుందని టీ పీసీసీ వర్గాలు చెబుతున్నాయి. పద్దెనిమిదో తేదీ నుంచి దరఖాస్తులు స్వీకరిస్తారు. వారం రోజుల పాటు దరఖాస్తుల స్వీకరణ ఉంటుంది. తర్వాత కాంగ్రెస్ ఎన్నికల కమిటీలో స్క్రీనింగ్ నిర్వహిస్తారు. కాంగ్రెస్ పార్టీ చాలా కాలంగా అధికారంలో లేకపోవడంతో పార్టీ నిర్వహణకు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటోంది. నిధుల సమస్య ఏర్పడటంతో ... వినూత్న మార్గాల ద్వారా పార్టీ నేతల నుంచే నిధులు సమీకరిస్తున్నారు. చాలా రాష్ట్రాల్లో టిక్కెట్ల కోసం దరఖాస్తులు చేసేవారి దగ్గర అప్లికేషన్ ఫీజులు వసూలు చేస్తూ వస్తున్నారు. తెలంగాణ లోనూ అదే పద్ధతి పాటిస్తున్నారు. ఒక్కో నియోజకవర్గం నుంచి నలుగురు ఐదుగురు నేతలు పోటీ పడుతూంటారు. టిక్కెట్ కావాలంటే దరఖాస్తు చేసుకోవాల్సిందేనని స్పష్టం చేయడంతో అందరూ అప్లికేషన్లు కొని.. దరఖాస్తు చేసుకోవాలి. రిజర్వుడు కేటగరి సీట్లను మినహాయించినప్పటికీ.. పార్టీకి ఈ అప్లికేషన్ల ద్వారానే ఒకటి రెండు కోట్ల వరకూ నిధులు లభిస్తాయన్న అభిప్రాయం ఉంది. ఆగస్టు 18 నుంచి 25 వరకు ఎమ్మెల్యే టికెట్ ఆశావహుల నుంచి అప్లికేషన్లు స్వీకరించనుంది. ఓసీ అభ్యర్థులైతే రూ. 50 వేలు, బీసీలైతే రూ. 25 వేలు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని కాంగ్రెస్ నేతలు సూచించారు. ఎస్సీ, ఎస్టీ ఎమ్మెల్యే అభ్యర్థులకు దరఖాస్తు రుసుము లేదని తెలిపింది. ఎమ్మెల్యే టికెట్ కోసం ఎంత మంది అయినా దరఖాస్తు చేసుకోవచ్చని కాంగ్రెస్ తెలిపింది. అయితే అప్లై చేసుకున్న వారికే టికెట్ల కేటాయింపు ఉంటుందని సమాచారం. దరఖాస్తులను పరిశీలించి ఎన్నికల్లో టికెట్లను కేటాయిస్తారని సమాచారం. ఆగస్టు 25 వరకు వచ్చిన దరఖాస్తులను కాంగ్రెస్ ఎన్నికల కమిటీ స్క్రీనింగ్ చేస్తుంది. ఈ సారి ఎలాగైనా తెలంగాణలో అధికారంలోకి రావాలని కాంగ్రెస్ అధిష్ఠానం ప్రయత్నాలు చేస్తుంది. కర్ణాటక ఫలితాల ప్రభావం తెలంగాణ ఉంటుందని భావిస్తుంది. దీంతో కాంగ్రెస్ పార్టీలో టికెట్ల కోసం ఒత్తిడి పెరుగుతోంది. నిజానికి కాంగ్రెస్ లో అభ్యర్థుల కసరత్తు చాలా కాలంగా నడుస్తోంది. ఎవరెవరికి టిక్కెట్లు ఇవ్వాలన్న దానిపై పూర్తి స్థాయిలో ఓ నిర్ణయానికి వచ్చారని చెబుతున్నారు. తొలి జాబితా సిద్ధమయిపోయిందని ఇప్పటికే సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. ఇప్పుడు కేవలం ఫార్మాలిటీ కోసం దరఖాస్తులు తీసుకుంటున్నారని చెబుతున్నారు. పలువురు నేతలకు టిక్కెట్లు హామీ ఇచ్చి ఇప్పటికే పార్టీలో చేర్చుకున్నారు. వారు కూడా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. కాంగ్గెస్ పార్టీ సీనియర్లు చాలా మంది తాము కూడా దరఖాస్తు చేసుకోవాలా అన్న మీమాం సలో ఉన్నారు. అయితే దరఖాస్తుకు వెల పెట్టింది.. టీ పీసీసీ కాదని.. హైకమాండేనని.. అందరూ డబ్బులు పెట్టి దరఖాస్తు చేసుకోవాల్సిం దేనని చెబుతున్నారు

# సెప్టెంబర్ చివరి వారంలో నోటిఫికేషన్

**హైదరాబాద్, ఆగస్టు 17**

తెలంగాణ రాజకీయ పార్టీలు వచ్చే వారమే ఎన్నికల నోటిఫికేషన్ అన్నంత కంగారు పడిపోతున్నాయి. అభ్యర్థుల జాబితాలను వడపోస్తున్నాయి. ప్రచార కార్యక్రమలను జోరుగా నిర్వహిస్తున్నారు 2018లో జరిగిన ఎన్నికలను సమయానికి ఓ నాలుగైదు రోజులు అటూ ఇటూగా షెడ్యూల్ ప్రకటించే అవకాశం ఉంది. అప్పట్లో అక్టోబర్ ఆరో తేదీన షెడ్యూల్ ప్రకటించారు. డిసెందర్ మొదటి వారంలో పోలింగ్ జరిగింది. ఆ ప్రకారం చూస్తే ఇంకా పోలింగ్ కు మూడు నెలల గడవు ఉంది. షెడ్యూల్ రావడానికి ఇంకా రెండు నెలల గడువు ఉంది. కానీ రాజకీయ పార్టీలు మరో వారంలో నోటిఫికేషన్ వచ్చేస్తుందన్నట్లుగా హడావుడి పడుతున్నాయి. గతంలో కాదని.. ముందే ఈ సారి ఈసీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటిస్తుందని రాజకీయ పార్టీలన్నీ గట్టిగా నమ్ముతూండటమే కారణం. సెప్టెంబర్ లో ఎన్నికల షెడ్యూల్ వస్తుందని అక్టోబర్‌లో పోలింగ్ ఉటుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తమ పార్టీ నేతలకు చెప్పారు. ఆ ప్రకారం ఎన్నికలకు సిద్ధమవ్వాలన్న సంకేతాలు కూడా పంపారు. అయితే ఒక్క కేటీఆర్ కే ఇలాంటి కాన్ఫిడెన్షియల్ సమాచారం అందిందా లేకపోతే.. పార్టీ నేతలు రిలాక్స్ కాకుండా అలా చెప్పారా అన్నది మాత్రం ఎవరిక తెలియదు. కానీ బీఆర్ఎస్ పార్టీ సన్నాహాలు చూస్తూంటే.. ఏ క్షణమైనా నోటిఫికేషన్ వస్తుందన్నట్లుగా చేస్తున్నారు. పథకాలను శరవేగంగా ప్రారంభించేస్తున్నారు. ఎన్నికల షెడ్యూల్ వచ్చినా కోడ్ అడ్డంకి రాకుండా ఉండటానికి అది పాత పథకం అని వాదించడానికి అవకాశం ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇక అన్ని రాజకీయ పార్టీలు అభ్యర్థులపై కసరత్తు ఓ రేంజ్ లో చేస్తున్నాయి. బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ ఇప్పటికే తుది లిస్ట్ తో రెడీగా ఉన్నారని బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ ఇటీవల ఎన్నికల కమిటీ సమావేశాన్ని నిర్వహించింది. అభ్యర్థుల ఎంపికపై చర్చలు జరిపారు. దరఖాస్తులు తీసుకోవాలని నిర్ణయించారు. నిజానికి కాంగ్రెస్ పార్టీ నేతలు బ్యాక్ ఎండ్ లో అభ్యర్థుల జాబితాను ఫైనల్ చేసుకున్నారని చెబుతున్నారు. దరఖాస్తులు అన్నీ ఫార్మలిటీనేనని చెబుతున్నారు. మరో వైపు భారతీయ జనతా పార్టీ కూడా హై అలర్ట్ లో ఉంది. పార్టీ ముఖ్య నేతలందర్నీ.. . హైకమండ్ ఢిల్లీ పిలిపించింది. ఎన్నికలు ముందే వస్తాయని ... ఏం చేయాలో చెప్పి పంపే అవకాశం ఉందని చెబుతున్నారు. ఐదు రాష్ట్రాల అసెంబ్లీలకు పదవి కాలం జనవరి రెండో వారంతో ముగుస్తుంది. రాజ్యాంగ నిబంధనల ప్రకారం ఆరు నెలలకు మందుగా ఎన్నికల ప్రక్రియ ప్రారంభించి నిర్వహించవచ్చు. ఆ ప్రకారం చూసుకుంటే.. ఇప్పుడు ఈసీకి ఎన్నికిల షెడ్యూల్ ఇవ్వడానికి అన్ని రకాల హక్కులు ఉన్నాయి. వాతావరణ పరిస్థితులు.. ఇతర కారణాలను చెప్పి.. ముందే నిర్వహించవచ్చు. ముందే నిర్వహించినా.. పాత అసెంబ్లీల పదవి కాలం జనవరి వరకూ ఉంటుంది. కానీ అధికార పార్టీ గెలిస్తే సమస్య ఉండదు.. కానీ ఓడిపోతే మాత్రం ప్రజాదరణ కోల్పోయినందున ముందే రాజీనామా చేయాల్సి వస్తుంది. ప్రస్తుత రాజకీయ పార్టీల సన్నద్ధద చూస్తూంటే .. వచ్చే నెలలోనే ఎన్నికల నోటిఫికేషన్ వస్తుందని పూర్తి స్థాయిలో నమ్మవచ్చు.

# 70 వేల డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీకి సిద్ధం

**హైదరాబాద్, ఆగస్టు 17:**

హైదరాబాద్ లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం, పంపిణీపై మంత్రి కేటీఆర్ ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. వారం రోజుల్లో తొలివిడత ఇండ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టాలని ఆదేశించారు.: జీహెచ్ఎంసీ పరిధిలో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్ల పంపిణీ ప్రక్రియపై పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ బుధవారం ప్రగతి భవన్ లో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. స్వాతంత్ర దినోత్సవ ప్రసంగంలో ముఖ్యమంత్రి చేసిన ప్రకటన నేపథ్యంలో డబుల్ బెడ్రూం ఇండ్ల పంపిణీ ప్రక్రియను జీహెచ్ఎంసీ మరింత వేగవంతం చేసింది. జీహెచ్ఎంసీ పరిధిలోని మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, సబితా ఇంద్రారెడ్డి, మహమూద్ అలీ, మల్లారెడ్డి , డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్, ఉన్నతాధికారులతో మంత్రి కేటీఆర్ భేటీ అయ్యారు. ఇప్పటికే 70 వేల ఇండ్లు నిర్మాణం పూర్తిచేసుకుని పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని, అర్హులైన లబ్ధిదారులకు అందించే కార్యక్రమం వేగంగా నడుస్తుందని అధికారులు మంత్రులకు తెలియజేశారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వెరిఫికేషన్ పక్రియ కూడా దాదాపు పూర్తి కావొచ్చిందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం జీహెచ్ఎంసీ పరిధిలో లక్ష ఇళ్ల నిర్మాణాన్ని లక్ష్యంగా పెట్టుకొని, వాటిని వేగంగా పూర్తి చేస్తుందని, ఇప్పటికే 75 వేలకు పైగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పూర్తి అయిందని మంత్రి కేటీఆర్ తెలిపారు. ఇందులో సుమారు 4500కు పైగా ఇళ్లను లబ్ధిదారులకు అందించామని తెలిపారు. నిర్మాణం పూర్తి చేసుకొని పంపిణీకి సిద్ధంగా ఉన్న సుమారు 70 వేల ఇండ్లను 5 లేదా 6 దశల్లో లబ్ధిదారులకు అందిస్తామని తెలిపారు. వచ్చే వారంలోనే తొలి దశ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ ప్రక్రియ ప్రారంభమవుతుందన్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను పూర్తిచేయాలని జీహెచ్ఎంసీ అధికారులకు మంత్రి కేటీఆర్ ఆదేశాలు జారీచేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల ప్రక్రియ పంపిణీ పై మంత్రులు పలు సూచనలు చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీకి సంబంధించి నగర ప్రజలు ఎంతో ఆత్రుతతో ఎదురుచూస్తున్నారని మంత్రులు తెలిపారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల గుర్తింపులో ఎలాంటి రాజకీయ ప్రమేయం లేదని పూర్తిగా అధికార యంత్రాంగమే క్షేత్రస్థాయి పరిశీలన పూర్తిచేసి అర్హులను గుర్తిస్తుందని మంత్రులు తెలిపారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం గుర్తించిన లబ్ధిదారులందరినీ వారికి కేటాయించే ఇండ్ల వద్దనే పంపిణీ కార్యక్రమం ఉండాలని ఈ సందర్భంగా మంత్రులు సూచించారు. గృహలక్ష్మి పథకానికి సంబంధించిన లబ్ధిదారుల ఎంపిక, పథకాన్ని మరింత వేగంగా ముందుకు తీసుకువెళ్లే విషయాన్ని కూడా మంత్రుల సమావేశంలో చర్చించారు. డబుల్ బెడ్రూం ఇండ్ల పంపిణీపై మంత్రి కేటీఆర్ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.

# మాతాశిశు మరణాల తగ్గింపులో తెలంగాణ నెంబర్ వన్

## మంత్రి హరీష్ రావు

**రంగారెడ్డి**

రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ లో నూతన తహసిల్దార్ కార్యాలయాన్ని మంత్రి హరీశ్ రావు గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, ఈనాడు ఎండీ కిరణ్, రామోజీ ఫిల్మ్ సిటీ ఎండీ విజయేశ్వరి, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.
మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ తహసిల్దార్, ఆర్డీవో భవనాలను రూ. 4.5 కోట్లతో నిర్మించిన రామోజీ ఫౌండేషన్ కు,సంస్థ ఛైర్మన్ రామోజీ రావు కి ప్రభుత్వం తరపున కృతజ్ఞతలు. ఇక్కడ ఆస్పత్రి నిర్మాణానికి కూడా ముందుకు రావడం సంతోషం. బాధితుల పక్షాన నిలవడంలో ఈనాడు, ఈటీవి సంస్థలు ఎప్పుడు ముందు ఉంటాయి. ప్రకృతి విపత్తు సమయాల్లో ప్రజలను ఆదుకోవడం అభినందించదగ్గ విషయ మని అన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత రంగారెడ్డి జిల్లా అభివృద్ధిలో దూసుకు పోతున్నది. హైదరాబాద్ ను చూస్తే న్యూయార్క్ నగరంలా కనిపిస్తున్న దని ఒక సందర్భంలో సినీహీరో రజనీకాంత్ అన్నారు. కేంద్ర ప్రభుత్వ అవార్డులు తెలంగాణకు ఎన్నో వస్తున్నాయి. ధాన్యం ఉత్పత్తిలో నెంబర్ 1 తెలంగాణ, వైద్యుల ఉత్పత్తిలో కూడా తెలంగాణ నెంబర్ 1. సీఎం కేసీఆర్ నాయకత్వంలో దేశానికి అన్నం పెట్టే రాష్ట్రంగా తెలంగాణ ఎదిగింది. జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ ఏర్పాటు చేశారు. కేసీఆర్ మరోసారి సీఎం కావాలని ప్రజలు ఆశీర్వదిస్తున్నరు. ఎక్కడా లా అండ్ ఆర్డర్ సమస్య లేదు. 9 ఏళ్లలో అందరూ అన్నదమ్ముల్లా కలిసి ఉంటున్నారు. ఇబ్రహీంపట్నం ఆస్పత్రిని వంద పడకల ఆసుపత్రిగా చేస్తాం, ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తాం. రంగారెడ్డి జిల్లాలో వచ్చే మెడికల్ కాలేజీతో వైద్యం, వైద్య విద్య అందుబాటులోకి వస్తుంది. మాతృ మరణాలు తగ్గించడం, శిశు మరణాలు తగ్గించడంలో తెలంగాణ దేశానికి ఆదర్శం. నీతి ఆయోగ్ ర్యాంకుల్లో తెలంగాణ మూడో స్థానంలో ఉందని అన్నారు.

# మైనర్ బాలికపై గ్యాంగ్ రేప్-తీవ్ర రక్తస్రావంతో బాలిక మృతి

**పెద్దపల్లి జిల్లా అప్పన్నపేట గ్రామ శివారు శివపార్వతి నగర్ లో ఘటన**

**పెద్దపల్లి**

పొట్టకూటి కోసం పరాయి రాష్ట్రం నుంచి కూలి పనుల కోసం వలస వచ్చిన ఓ మైనర్ బాలికను నలుగురు వ్యక్తులు అత్యాచారం చేయడంతో తీవ్ర రక్తస్రావమై బాలిక మృతి చెందిన సంఘటన పెద్దపల్లి జిల్లాలో ఆలస్యంగా వెలుగు చూసింది. పెద్దపల్లి మండలం అప్పన్నపేట గ్రామపంచాయతీ పరిధిలోని శివ పార్వతి నగర్ లో ఈ అమానవీయ సంఘటన చోటుచేసుకుంది. మధ్యప్రదేశ్ రాష్ట్రం బాలగట్ జిల్లాలోని కజరి గ్రామానికి చెందిన నమిత అనే 16 సంవత్సరాల దినసరి కూలి గత రెండు సంవత్సరాలుగా తన అక్క బావలతో కలిసి పెద్దపల్లి పట్టణ శివారులోని శివ పార్వతి నగర్ లో ఓ కాంట్రాక్టర్ వద్ద భవన నిర్మాణ కార్మికురాలుగా పనిచేస్తుంది. ఈనెల 14వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు ప్రాంతంలో బాలిక పనిచేసే ఇంటి కాంట్రాక్టర్ వద్ద పనిచేసే ఓ యువకుడు కూలి డబ్బులు చెల్లిస్తానని మాయమాటలు చెప్పి నిర్మానుష్య ప్రదేశానికి తీసుకెళ్లి నలుగురు వ్యక్తులు అత్యాచారం చేసి అర్ధరాత్రి 12 గంటల ప్రాంతంలో తనను పని ప్రదేశం వద్ద వదిలేసి వెళ్లినట్లు మైనర్ బాలిక వాయిస్ రికార్డులో తెలిపింది. మైనర్ బాలికను పెద్దపల్లి ప్రాంతానికి చెందినట్లుగా భావిస్తున్న నలుగురు యువకులు అత్యాచారం చేసినట్లు సహచర కూలీలకు బాధితురాలు తెలుపుతుండగా తోటి కూలీలు వాయిస్ రికార్డు చేశారు. ఊహించని సంఘటనకు భయభ్రాంతులకు గురైన బాదితురాలి కుటుంబం పెద్దపల్లిని విడిచి బొలెరో వాహనంలో మధ్యప్రదేశ్ కు వెళుతున్న క్రమంలోని మార్గమధ్యంలో అత్యాచారానికి గురైన బాలిక చనిపోయినట్లు మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన మైనర్ బాలిక తో పని చేసే తోటి కూలీలు పేర్కొన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఈ గ్యాంగ్ రేప్ కు పాల్పడిన నలుగురు వ్యక్తులను గుర్తించే పనిలో ఉన్నారు.

# యధావిధిగా వందేభారత్

**హైదరాబాద్, ఆగస్టు 17**

వందే భారత్ రేక్ స్థానంలో నేటికి సంప్రదాయ కోచ్‌లు అందుబాటులోకి తెస్తున్నట్లు రైల్వే అదికారులు ప్రకటించారు. సాంకేతిక కారణాలతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెబుతున్నారు. సాంకేతిక లోపం కారణంగా రైలు నెంబర్ 20833/34 (విశాఖపట్టణం -సికింద్రా బాద్ - విశాఖపట్టణం) స్థానంలో వందే భారత్ రైలు స్థానంలో సంప్రదాయ బోగీలు అమర్చారు. సాంకేతిక లోపాన్ని గుర్తించిన వెంటనే, వందే భారత్ రైలులో రిజర్వేషన్ చేసుకున్న ప్రయాణికులందరికీ వసతి కల్పించడానికి కొత్త రైలు ఏర్పాటు చేసినట్టు అధికారులు వెల్లడించారు. విశాఖపట్టణం నుంచి 05:45 గంటలకు బయల్దేరాల్సిన రైలు 07:05 గంటలకు బయలుదేరిందని అన్నారు. వందే భారత్ రైలు సర్వీసులతో సమానంగా ప్రయాణికులందరికీ భోజన ఏర్పాట్లు చేస్తున్నామని అధికారులు వెల్లడించారు. రైలు రద్దవడంతో ప్రయాణి కులందరికీ ఆటోమేటిక్ రీఫండ్స్‌ను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. ప్రత్యేక రైలులో టికెట్లు జారీ చేశామని పేర్కొన్నారు. ఫెసిలిటేషన్ కౌంటర్ ఏర్పాటు చేశామని, అన్ని స్టేషన్లలో క్రమం తప్పకుండా ప్రకటనలు చేస్తున్నట్లు వెల్లడించారు. ఎక్స్ వివిఎస్ కెపి రైలు వెంట ఒక అధికారితో పాటు 9 మంది టిటిఇలు ఉన్నారని, ఐఆర్సీటీసీకి చెందిన 34 మంది కేటరింగ్ స్టాఫ్, ఇద్దరు సూపర్వైజర్లు రైలులో ఉన్నారని పేర్కొన్నారు. ట్రైన్ నెంబర్ 20834 (సికింద్రాబాద్ - విశాఖపటట్నం) సాంకేతిక లోపం కారణంగా రైలు నెంబర్ 20834, (ఎస్సీ - వీఎస్కేపీ) వందే భారత్ స్థానంలో సంప్రదాయ కోచ్ రైలును పెట్టారు. రైలులో రిజర్వేషన్ చేసుకున్న ప్రయాణ కులు తమ ప్రయాణ అవసరాలను తీర్చుకునేలా రైల్వే శాఖ అన్ని చర్యలు తీసుకుంటోంది. రైలులో రిజర్వేషన్ చేసుకున్న ప్రయాణికులకు ఈ మేరకు వారి సెల్ ఫోన్ నెంబర్లకు మెసేజ్‌లు పంపుతున్నామని ప్రతి స్టేషన్‌కు ముందే ప్రయాణీకులను అలర్ట్ చేస్తున్నట్లు తెలిపారు. ప్రయాణీకులు తమ టిక్కెట్లను రద్దు చేసుకోవచ్చని, లేదంటే ప్రత్యేక కన్వెన్షన్ రేక్ ద్వారా ప్రయాణించవచ్చని పేర్కొన్నారు. ప్రయాణీకులు తమ టికెట్‌ను రద్దు చేసుకుంటే, వారికి పూర్తి రీఫండ్ చేస్తామంటున్నారు రైల్వే అధికారులు. ప్రత్యేక రైలులో ప్రయాణిస్తే, ప్రయాణీకులకు ఛార్జీల వ్యత్యాసం కూడా ఇస్తున్నట్టు తెలిపారు. ఈ రైలు సికింద్రాబాద్ నుంచి మధ్యాహ్నం మూడు గంటలకు బయలుదేరుతుంది. వందే భారత్ రైలు సర్వీసులతో సమానంగా ప్రయాణికులందరికీ క్యాటరింగ్ ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. అన్ని స్టేషన్లలో క్రమం తప్పకుండా ప్రకటనలు చేస్తున్నామని, ప్రయాణీకుల అవసరాలను తీర్చడానికి తగినంత టికెట్ చెకింగ్ స్టాఫ్, సెక్యూరిటీ, క్యాటరింగ్ సిబ్బందిని నియమించామని రైల్వే శాఖ వెల్లడించింది. సాంకేతిక లోపం కారణంగా గురువారం మాత్రమే వందేబారత్ రైలులో మార్పులు చేశామని రైల్వే అధికారులు వెల్లడించారు. ఈ విషయంలో ప్రయాణీకులకు జరిగిన అసౌకర్యానికి చింతుస్తున్నామని, రాబోయే రోజుల్లో యథావిధిగా రైలు సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. మరమ్మత్తుల వల్ల ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని అధికారులు చెబుతున్నారు.

# సిటీలో స్టీల్ బ్రిడ్జి....ట్రాఫిక్ కు చెక్... 19న ప్రారంభం

**హైదరాబాద్, ఆగస్టు 17:**

నిత్యం రద్దీతో పెరుగుతున్న ట్రాఫిక్ కష్టాలను తగ్గించేందుకు ఫ్లై ఓవర్ల నిర్మాణాలతో ట్రాఫిక్ కష్టాలను తగ్గించే ప్రయత్నం చేస్తోంది ప్రభుత్వం. ఎస్ఆర్‌డీపీ కింద నగరంలో సిగ్నల్ ఫ్రీ సిటీ లక్ష్యంగా చేపట్టిన 32 ఫ్లై ఓవర్లు అందుబాటులోకి రాగా.. నగర కిర్తీకిరిటంలో మరో కలికితురాయి లాంటి స్పెషల్ ఫ్లై ఓవర్ రెడీ అయింది. స్ట్రాటజిక్ రోడ్ డెవలప్ మెంట్ ప్రోగ్రాం కింద 30 వేల కోట్ల రూపాయలతో పలు పై వంతెనలు, అండర్ పాస్ లు నిర్మించింది. ఇప్పటివరకు 32 ప్రాజెక్టులు అందుబాటులోకి రాగా.. 33వ ప్రాజెక్టుగా ఇందిరా పార్క్ నుంచి వీఎస్టీ వరకు నిర్మించిన స్టీల్ బ్రిడ్జి నగరవాసులకు అందుబాటులోకి వస్తోందిలోయర్ ట్యాంక్ బండ్ నుంచి వీఎస్టీ వరకు 2.6 కిలోమీటర్ల దూరంలో 5 జంక్షన్లతో ఎవరైన ఆర్టీసీ క్రాస్ రోడ్డు దాటి విద్యానగర్ వైపు వెళ్లాలంటే అరగంట టైం పడుతుంది. ఆ దూరాన్ని మరింత చేరువచేసేలా జంక్షన్లు జామ్ కాకుండా వాటిపై నుంచి దక్షిణ భారతంలోనే అతిపొడవైన 2.6 కిలోమీటర్ల స్టీల్ బ్రిడ్జిని ప్రభుత్వం నిర్మించింది. నిత్యం రద్దీ ఉండే ఇందిరాపార్కు, ఎన్టీఆర్ స్టేడియం, అశోక్ నగర్, మూవీ థియోటర్ల జంక్షన్ ఆర్టీసీ క్రాస్ రోడ్, బస్ భవన్, వీఎస్టీ వరకు ఈ స్టీల్ వంతెనతో ట్రాఫిక్ సమస్య తీరనుందిఇరుకైన ఈ రోడ్డుమార్గంలో కాంక్రీట్ ఫ్లై ఓవర్ కంటే స్టీల్ బ్రిడ్జి నిర్మాణం మేలని ఇంజనీర్లు నిర్ణయం తీసుకున్నారు. 2020 జులై 10న శంకుస్థాపన జరిగినా 2021 జనవరిలో పనులు ప్రారంభమయ్యాయి. రెండున్నరేళ్లలో పూర్తైన స్టీల్ బ్రిడ్జి 4 లైన్ల రోడ్ తో ఏర్పాటు చేశారు. 450 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో 12,500 మెట్రిక్ టన్నుల ఇనుముతో దీన్ని నిర్మించారు. సన్నటి ఐరన్



పిల్లరు 81 ఉంటే 426 దూలాలు నిర్మించినట్లు ఇంజనీర్లు తెలిపారు. నగరంలో మరో మైలురాయిగా నిలిచే ఫ్లై ఓవర్ తమ నియోజకవర్గంలో రావడంపై స్థానిక ఎమ్మెల్యే ముఠా గోపాల్, బిఆర్ఎస్ యువజన నాయకులు ముఠా జైసింహా సంతోషం వ్యక్తం చేశారు. ఈ మార్గంలో రోజూ లక్ష వాహనాలు నడుస్తూ ఉంటాయి. సాధారణంగా తెలుగుతల్లి ఫ్లై ఓవర్ మీద నుంచి వచ్చే వాహనాలు ఓయూ, నల్లకుంట వైపు వెళ్లాలంటే 30 నుంచి 40 నిమిషాల సమయం పడుతుంది. వాహనాల డెన్సిటీ ఎక్కువ ఉండటంతో పాటు జంక్షన్లు ఎక్కువగా ఉండటంతో ట్రాఫిక్ టెన్షన్ షరామాములే ఇక్కడ. ఈ స్టీల్ బ్రిడ్జి నిర్మాణంతో 2.6 కిలోమీటర్ల దూరమైన లోయర్ ట్యాంక్ నుంచి వీఎస్టీ వరకు 5 నిమిషాల్లో వెళ్లొచ్చు. అంటే అరగంట జర్నీలో 25 నిమిషాల సమయం ఆదా అవుతుంది. దీనిపై వాహనాదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నగరంలో పలు చోట్ల ఫ్లై ఓవర్ల పై నుంచి మెట్రో లైన్ ఉంది. కానీ ఇక్కడ మెట్రో రైలు పై నుంచి ఈ బ్రిడ్జి నిర్మించారు. మెట్రో లైన్ పై నుంచి వెళుతున్న తొలి ఫ్లైఓవర్ గా ఈ వంతెన ప్రత్యేకత దక్కించుకుంది. కాంక్రీట్ ఫ్లైఓవర్లతో పోలిస్తే స్టీల్ బ్రిడ్జి నిర్మాణానికి ఖర్చు ఎక్కువై తక్కువ టైంలో పూర్తి చేయొచ్చు. 2020 జులై 10న ఈ ఫ్లైఓర్ నిర్మాణానికి శంకుస్థాపన జరిగింది. 2021 జనవరిలో పనులు ప్రారంభమయ్యాయి. కేవలం రెండున్నర ఏళ్లలో 4 లైన్ల రోడ్‌తో స్టీల్ బ్రిడ్జి నిర్మించారు. రూ.450 కోట్ల అంచనా వ్యయం కాగా 12,500 మెట్రిక్ టన్నుల ఇనుమును ఉపయోగించారు. సన్నటి ఐరన్ పిల్లర్లు 81, 426 దూలాలు నిర్మించారు. తెలుగుతల్లి ఫ్లై ఓవర్ మీద నుంచి వచ్చే వాహనాలు ఓయూ, నల్లకుంట వైపు వెళ్లాలంటే 30 నుంచి 40 నిమిషాల సమయం పడుతుంది. జంక్షన్లు ఎక్కువగా ఉండటంతో ట్రాఫిక్ ఎక్కువగా ఉంటుంది. ఈ స్టీల్ బ్రిడ్జి నిర్మాణంతో 2.6 కిలోమీటర్ల దూరమైన లోయర్ ట్యాంక్ నుంచి వీఎస్టీ వరకు 5 నిమిషాల్లో వెళ్లొచ్చు. నగరంలో పలు చోట్ల ఫ్లై ఓవర్ల పై నుంచి మెట్రో లైన్ ఉంటుంది. కానీ ఇక్కడ మెట్రో లైన్ పైనుంచి వెళ్లేలా ఈ బ్రిడ్జి నిర్మించారు. సిటీలో మెట్రో లైన్‌పై నుంచి వెళ్తున్న తొలి ఫ్లైఓవర్ గా ఈ వంతెన ప్రత్యేకత దక్కించుకుంది. కాంక్రీట్ ఫ్లైఓవర్లతో పోలిస్తే స్టీల్ బ్రిడ్జి నిర్మాణానికి ఖర్చు ఎక్కువై, కానీ తక్కువ టైంలో నిర్మాణాలను పూర్తి చేయొచ్చు. వందేళ్లకు పైగా మన్నిక ఉంటుందట. ఆగస్టు 19న ఈ ఇందిరా పార్క్ టూ వీఎస్టీ స్టీల్ బ్రిడ్జిని మంత్రి కేటీఆర్ చేతులమీదుగా ప్రారంభించనున్నట్లు జీహెచ్ఎంసీ అధికారులు తెలిపారు. నగరంలో మరో మైలురాయిగా నిలిచే ఫ్లై ఓవర్ తమ నియోజక వర్గంలో రావడంపై స్థానిక ఎమ్మెల్యే ముఠా గోపాల్, బీఆర్ఎస్ నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌కు రుణపడి ఉంటామన్నారు. అలాగే మన్నిక కూడా దాదాపు వందేళ్ల పై మాటే అంటున్నారు ఇంజనీర్లు. ఆగస్టు 19 న ఈ ఇందిరా పార్క్ టూ వీఎస్టీ స్టీల్ బ్రిడ్జిని మంత్రి కేటీఆర్ చేతులమీదుగా ప్రారంభించనున్నట్లు జీహెచ్ఎంసీ అధికారులు తెలిపారు.

# గంగవరం పోర్టు దగ్గర ఉద్రిక్తత

**విశాఖపట్నం**

విశాఖలోని అదాని గంగవరం పోర్టు దగ్గర హై టెన్షన్ వాతావరణం కని పించింది. గంగవరం పోర్టు వద్ద కార్మికులు చేపట్టిన పోర్టు బంద్ ఉద్రిక్తతకు దారి తీసింది. కార్మికులు, పోలీసులకు మధ్య జరిగిన తోపులా టలో పలువురికి గాయాలయ్యాయి. తమ డిమాండ్లను నెరవేర్చాలంటూ కార్మిక సంఘం నేతలు పోర్టు ముట్టడికి పిలుపునిచ్చారు. ఈ క్రమంలో పోర్టువై పునకు ఎవరూ రాకుండా పోలీసులు భారీగా మోహరించారు. పోర్టు ప్రధాన ద్వారానికి 100 మీటర్ల దూరంలోని అదనపు గేటు వద్ద ఆందోళనకారుల ను అడ్డుకునేందుకు యత్నించారు. గేటుకు ఇరువైపులా భారీ ఇనుప కంచె ఏర్పాటు చేశారు. అప్పటికే పోర్టు ప్రధా న ద్వారం వద్దకు కార్మికులు, కార్మిక సంఘం నేతలు భారీగా చేరుకున్నారు. పోలీసులు కార్మికుల్ని అడ్డుకోవడంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది. కార్మికులకు పోలీసులకి మధ్య హై టెన్షన్ వాతావ రణం నెలకొంది. ఈ క్రమంలో తోపులా ట జరిగి పది మంది పోలీసులకు గా యాలయ్యాయి. పలువురు కార్మికుల కు కూడా గాయాలయ్యాయి. పలువు రు మహిళలు సొమ్మిసిల్లి పడిపోయా రు. గాజువాక సీఐ కాలికి ముల్ల కంచె దిగగా.. ఇద్దరు కానిస్టేబుళ్లకు తలకి తీవ్ర గాయాలయ్యాయి. పోర్టు వద్ద బ్యారికేడ్లు పెట్టి మరీ పోలీసులు అదుపు చేశారు. పోర్టులో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం రూ.36వేలు చెల్లించాలని, తొలగించిన వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# తాడేపల్లిగూడెం పట్టణంలో మెగా హెల్మెట్ డ్రైవ్

**తాడేపల్లిగూడెం**

పశ్చిమగోదావరి జిల్లా ఎస్పీ యూ రవి ప్రకాష్, తాడేపల్లిగూడెం పట్టణ సీఐ నాగరాజు ఆదేశాల మేరకు మెగా హెల్మెట్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తాడేపల్లిగూడెం పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ బోనాగిరి రాజు, ట్రాఫిక్ ఎస్సై సుబ్రమణ్యం తెలిపారు. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం పట్టణ పోలీస్ ఐలాండ్ సెంటర్ వద్ద మెగా హెల్మెట్ డ్రైవ్ నిర్వహించారు. వాహనదారులకు హెల్మెట్ వాడకంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై బొనాగిరి రాజు మాట్లాడుతూ వాహనదారులు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాలు కాపాడుకోవాలని సూచించారు. హెల్మెట్ లేకపోవడం వల్లనే తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. హెల్మెట్ ధరించకపోవడం వల్ల ప్రమాదాలు జరిగిన సమయాల్లో ద్విచక్ర వాహనదారులు మరణించడం జరుగుతుందన్నారు. తమ కోసం, తమ కుటుంబం కోసం దీనిని ఒక బాధ్యతగా తీసుకుని ద్విచక్ర వాహనదారులు ఖచ్చితంగా ప్రయాణ సమయంలో హెల్మెట్ ధరించాలని, పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు. ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# అందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయి

**హైదరాబాద్**

తెలంగాణ భవన్ లో ఖమ్మం జిల్లా చేరికల సమావేశంలో భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ తారక రామారావు పాల్గొన్నారు. కాంగ్రెస్ నుంచి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు భారత రాష్ట్ర సమితిలో తిరిగి చేరారు.

మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని పట్టుకొని వెళ్లడం అంటే కుక్కను పట్టుకొని గోదారిని ఈదడం లాంటిదనే విషయం మన వెంకట్రావు కి నెల రోజుల్లోనే అర్థమైంది. పార్టీలో తిరిగి చేరుతున్నందుకు ఆయనకు అభినందనలు. ఆయనతోపాటు ఆయన ద్వారా చేరిన పార్టీ నాయకుల రాజకీయ భవిష్యత్తును పార్టీ చూసుకుంటుంది. ఒకప్పుడు కొమురం భీం కోరుకున్న జల్, జంగల్, జమీన్ నినాదం స్ఫూర్తిని తెలంగాణ ప్రభుత్వం ముందుకు తీసుకుపోతున్నది. ఒక్క వర్షాకాలంలోనే కోటి ఎకరాల జమీన్ లో పంటను తెలంగాణ ఈరోజు సాగు చేస్తుంది. తెలంగాణ మొత్తంగా భూమాత పచ్చ చీర కట్టుకున్నదా అన్న తీరుగా పంటలు పండిస్తున్నది మన రైతాంగం. ఒకప్పుడు మనం అనుకునే తెలంగాణ కోటి రతనాల వీణ... ఈరోజు కోటి ఎకరాల మాగానంగా మారింది. ఇది కేసీఆర్ వల్లనే సాధ్యమైంది. ఒకప్పుడు మంచం పట్టిన మన్యం అనే వార్తలు వస్తుండే ...ఇప్పుడు అలాంటి పరిస్థితి ఉన్నదా... ఇంటింటికి నీరు ఇవ్వాలన్న లక్ష్యాన్ని సాధించిన ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్. మన ముఖ్యమంత్రి జాతిని మేల్కొల్పిన తర్వాత మిషన్ భగీరథను ఆదర్శంగా తీసుకొని జల్జీవన్ మిషన్ కార్యక్రమాన్ని కేంద్రం చేపట్టింది కాంగ్రెస్ పాలిత చతిస్గడ్ రాష్ట్రంలో... గోదావరి అవతల ఉన్న ప్రాంతాల్లో పోడు భూములకు పట్టాలను కాంగ్రెస్ పార్టీ ఇచ్చిందా . మరి తెలంగాణలో నాలుగు లక్షల 50 వేలు ఎకరాల పోడుభూమి పట్టాలు ఇచ్చినట్లు ఛత్తీస్గఢ్ల ఇచ్చారా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ పాలిస్తున్న చత్తీస్గడ్ లో రైతుబంధు రైతు బీమా ఉన్నదా . 24 గంటల ఉచిత విద్యుత్తు వ్యవసాయ రంగానికి అక్కడ ఉన్నదా . పండించిన పంట మొత్తాన్ని తెలంగాణ ప్రభుత్వం కొంటె మరి కాంగ్రెస్ చత్తీస్గడ్ లో కొంటున్నదా. కాంగ్రెస్ పాలిత చత్తీస్గడ్ రాష్ట్రం నుంచి రైతులు తెలంగాణకు వచ్చి తమ పంటను అమ్ముకుంటున్నారు. మరి రైతులకు సహాయం చేయని కాంగ్రెస్ కు ఎందుకు ఓటు వేయాలి . కమ్యూనిస్టులు, నక్సలైట్లు ఒకప్పుడు చెప్పిన సమస్య స్థాపన ఇప్పుడు జరుగుతున్నది. రాష్ట్రంలో పెరుగుతున్న సంపద... సృష్టించబడుతున్న సంపద... పట్టణాలు.. పల్లెలల అంతరం లేకుండా పెరుగుతున్నది. అన్ని వర్గాల వారికి... సమాజంలోని అందరికీ అనేక సంక్షేమ ఫలాలు అందుతున్నాయి . 60 ఏళ్లు అధికారంలో ఉండి 200 పెన్షన్ ఇచ్చినవాడు.. ఈరోజు నాలుగు వేలు ఇస్తా అంటే ఎట్ల నమ్మాలి. అధికారంలోకి రాలేనోడు 4000 కాదు 40 వేలు ఇస్తాం అన్న ప్రజలు నమ్మరు . పేద, బిక్కి, చిన్న సన్నకారు రైతులకు మూడు గంటల కంటే ఎక్కువ కరెంటు వద్దన్న పిసిసి ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీకి ఉన్నారు. పేద రైతులకు సంక్షేమ పథకాలు ఓర్వలేని కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు అవసరమా ఆలోచించాలి. కాంగ్రెస్ పార్టీ నాయకులకు కూడా రైతుబంధు వస్తది. మిషన్ భగీరథ నీళ్లు వస్తవి... ఆసరా పెన్షన్ వస్తది... కళ్యాణ లక్ష్మి వస్తది... షాది ముబారక్ వస్తది. అవన్నీ జేబులో పెట్టుకొని కెసిఆర్ తిట్టడం.. విమర్శ చేయడం అలవాటుగా మారింది. కాంగ్రెస్ పార్టీకి... అందులోని నాయకులకి పదవులు రాకపోవడమే ప్రజల సమస్యగా చిత్రీకరిస్తే... ప్రజలు ఆదరించరన్న విషయం కాంగ్రెస్ గుర్తుంచుకోవాలి. గిరిజనులకి 10% రిజర్వేషన్ పెంచిన ప్రభుత్వం భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం. పోడు భూములకు పట్టాలు ఇచ్చి ,గిరిజనులకు పంచాయతీలు ఏర్పాటు చేసి స్వయం పాలన అధికారం ఇచ్చి, రిజర్వేషన్లు పెంచిన ఘనత కేసిఆర్ డి కాదా ఆలోచించాలి. యాదాద్రి స్థాయికి తగ్గకుండా భద్రాద్రి రామాలయ అభివృద్ధిని మన ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తారు.. కచ్చితంగా ఆ బాధ్యత మేమే తీసుకుంటాం. తిరిగి అధికారంలోకి రాగానే... భద్రాద్రి రాముడి గుడిని అద్భుతంగా పునర్నిర్మిస్తాం..ఎవరికీ ఈ అనుమానాలు అవసరం లేదు . 60 సంవత్సరాల పాటు అధికారం వెలగబెట్టి ప్రజలకు సంక్షేమం.. అభివృద్ధి అందజేయని కాంగ్రెస్ పార్టీకి ఎందుకు వేయాలి. కాంగ్రెస్ పార్టీ ఇప్పుడే కొత్తగా వచ్చినట్లు మరొకసారి అవకాశం అడుగుతున్న మోసపూరిత వైఖరిని ప్రజలు గుర్తించాలని అన్నారు.

# మంత్రి మల్లారెడ్డి నుండి ప్రాణహాని ఉంది

**30 కోట్ల భూమిని కాజేసేందుకు మంత్రి కుట్ర**

**మంత్రి మల్లారెడ్డి, ఆయన బామ్మర్ది శ్రీనివాస్ రెడ్డి దౌర్జన్యం**

**న్యాయం చేయాలి**

**మర్రి వెంకట్ రెడ్డి, దయాసాగర్ రెడ్డి**

**హైదరాబాద్**

మేడ్చల్ జిల్లా గుండ్ల పోచంపల్లి లోని మంత్రి మల్లారెడ్డి కాలేజ్ ఎదురుగా ఉన్న 4.5 ఎకరాల భూమి సుంకరి కుటుంబం నుండి మేము కొన్నాం. సుంకరి కుటుంబానికి చెందిన 8 ఎకరాల భూమిలో మేం 4.5 ఎకరాలు కొన్నాం. మంత్రి మల్లారెడ్డి తన భార్య కల్పన పెరు మీద 8 ఎకరాల్లో 2 ఎకరాలు కొన్నారు. అయితే మొత్తం భూమి కాజేసేందుకు.. మంత్రి కుట్ర చేస్తున్నారని మర్రి వెంకట్ రెడ్డి, దయాసాగర్ రెడ్డి లు ఆరోపించారు. గురువారం నాడు ఇద్దరూ మీడియాతో మాట్లాడారు. భూమి వద్దకు వెళ్లిన మా పై మంత్రి, ఆయన అనుచరులు దాడి చేశారు. మంత్రి బామర్ది శ్రీనివాస్ రెడ్డి గన్ తో షూట్ చేస్తామంటూ.. బెదిరింపులు చేస్తున్నారు. భూమిని వదిలి వెళ్లాలని ఆదేశాలు ఇస్తున్నారు. పోలీసులకు పిర్యాదు చేసినా.. రాజకీయ ఒత్తిడి ఉందంటూ పట్టించుకోవడం లేదు. భూ రికార్డుల నుండి మా పేరు తొలగించి.. అక్రమంగా మంత్రి వారి పేరు పై మార్చుకున్నారు. మా భూమి మాకు ఇప్పించాలని ప్రభుత్వం కు విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు. మంత్రి మల్లారెడ్డి నుండి మాకు ప్రాణహాని ఉంది.. రక్షణ కల్పించి న్యాయం చేయాలంటూ.. సీఎం కేసీఆర్ కు విజ్ఞప్తి చేసారు. మంత్రి మల్లారెడ్డి చాలా మంది రైతులను మోసం చేస్తున్నారని ఆరోపించారు.

# అన్నీ నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ గెలవాలి

**హైదరాబాద్**

తెలంగాణ ఉద్యమంలో, తెలంగాణ తర్వాత ప్రభుత్వ ఏర్పాటులో జరిగిన ఎన్నికల్లో పెద్ద ఎత్తున విజయం సాధించిన తర్వాత భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా అభివృద్ధి కోసం అనేక అభివృద్ధి పనులు చేశారని మంత్రి పువ్వాడ అజయ్ అన్నారు. మూడోసారి గెలిచి ముఖ్యమంత్రి కేసీఆర్ సీఎంగా హ్యాట్రిక్ సాధించబోతున్నారు. పని చేసిన, అభివృద్ధి చేసిన ప్రభుత్వాన్ని గెలిపించాల్సిన బాధ్యత ఖమ్మం జిల్లా ప్రజల పైన ఉన్నది. ఖమ్మం జిల్లా బిడ్డగా నా జీవితంలో ఎప్పుడు చూడని అభివృద్ధి 9 సంవత్సరాలలో జరిగింది. ఒకప్పుడు గుడేలకి, తండాలకి రోడ్డు, విద్యుత్ సౌకర్యాలు లేకుండే. మంచినీళ్లు లేకుండే... మిషన్ భగీరథ ద్వారా మన ముఖ్యమంత్రి కేసీఆర్ నీళ్ళు ఇచ్చారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని గిరిజనులకు లక్షన్నర ఎకరాల పట్టాలు ఇచ్చిన గొప్ప నాయకుడు మన ముఖ్యమంత్రి కేసీఆర్. దశాబ్దాలుగా గతంలోని ప్రభుత్వాన్ని పట్టించుకోని పోడు భూములకు పట్టాలు ఇచ్చి గిరిజనులకు ఎనలేని సహాయం చేశారు.

ఖమ్మం జిల్లాలో ఎవరికి టికెట్ ఇచ్చిన పార్టీ సైనికులుగా పనిచేసి గెలిపించుకోవాల్సిన బాధ్యత మన పైన ఉన్నది. రానున్న మూడు నెలల్లో ప్రతి ఇంటి గడపకు వెళ్లి... అన్ని నియోజకవర్గాల్లో పార్టీ జెండా ఎగరవేయాల్సిన అవసరం ఉన్నది. రాబోయే మన ప్రభుత్వంలో మన ఎమ్మెల్యేలే ఉంటే అభివృద్ధిని మరింత వేగంగా ముందుకు తీసుకుపోయే అవకాశం ఉన్నది. మన పార్టీ ఎమ్మెల్యేలు మన ప్రభుత్వంలో ఉంటే పెద్ద ఎత్తున అభివృద్ధి జరుగుతుంది. ప్రజల ఆకాంక్షలు వేగంగా నెరవేరుతాయని అన్నారు.

పార్టీ ద్వారా పెద్దవాళ్ళు అయి పార్టీకి ద్రోహం చేసిన కొంతమంది నాయకులు... ముఖ్యమంత్రి పైన కేటీఆర్ పైన విమర్శలు చేస్తున్నారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొనని నాయకులు... నేడు తెలంగాణ అమరవీరుల గురించి తెలంగాణ ఉద్యమం గురించి మోసపూరిత మాటలు మాట్లాడుతున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ని విమర్శించే స్థాయి మీకు లేదు అనే విషయం గుర్తుంచుకుంటే మంచిదని అన్నారు.

# 16న ఓరుగల్లు సభ నుంచి శంఖారావం

**హైదరాబాద్, ఆగస్టు 17**

బీఆర్ఎస్ అధికార యంత్రాంగం గెలుపే లక్ష్యంగా అనేక కార్యక్రమాలు చేస్తోంది. వీలయినన్ని సభలు నిర్వహిస్తూ.. ముందుకెళ్తోంది. అక్టోబర్ 16వ తేదీన 10 లక్షల మందితో వరంగల్ జిల్లా భారీ బహిరంగ సభ నిర్వహించబోతున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. సభ ఏర్పాట్లపై ఉమ్మడి వరంగల్ జిల్లా ముఖ్య నేతలకు సీఎం కేసీఆర్ సమాచారం ఇచ్చినట్లు తెలిసింది. రాష్ట్రంలో అన్ని పార్టీల కంటే ముందే ఇప్పటికే బీఆర్ఎస్ ఎన్నికల సన్నాహాలు మొదలు పెట్టింది. పార్టీ నేతలు కేటీఆర్, కవిత, హరీష్ రావుతోపాటు ముఖ్య నేతలంతా తమ తమ ప్రాంతాల్లో ప్రజల్లోకి వెళ్లి జోరుగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ ప్రచార కార్యక్రమాన్ని అత్యున్నత స్థాయికి తీసుకెళ్తూ... అక్టోబర్ 16వ తేదీన భారీ బహిరంగ సభ ద్వారా ఎన్నికల ప్రచారాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నట్లు సమాచారం. మలిదశ ఉద్యమం ప్రారంభం నుంచి కేసీఆర్ కు వరంగల్ బాగా అచ్చొచ్చింది. అందుకే ఇక్కడి నుంచే వచ్చే ఎన్నికల కోసం ప్రచార శంఖారావం పూరించాలని నిర్ణయించినట్లు తెలిసింది. సహజంగా బీఆర్ఎస్ బహిరంగ సభ అంటేనే ప్రజలంతా తెగ ఆసక్తిగా ఎదురు చూస్తుంటారు. జన సమీకరణ బహిరంగ సభ నిర్వహణ, ఏర్పాట్లు.. ఇలా అన్నింట్లోనూ ప్రత్యేకత ఉంటుంది. 150 ఎకరాల్లో బహిరంగ సభ, 200 ఎకరాల్లో పార్కింగ్ ఉండేలా వరంగల్ నగర శివారులోని దేవన్నపేట ప్రాంతాన్ని ప్రాథమికంగా గుర్తించినట్లు వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఏప్రిల్ లో ప్రకటించారు. ఈ మేరకే సభ ఏర్పాట్లు మొదలు పెట్టినట్లు తెలుస్తోంది. అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ అక్టోబర్ తొలి వారంలో వస్తుందని అంచనా వేస్తున్నారు. ఈ ప్రక్రియ ముందే అన్ని రకాలుగా ఎన్నికలకు సిద్ధమయ్యేలా బీఆర్ఎస్ అధిష్టానం ఏర్పాట్లు చేసుకుంటుంది. షెడ్యూల్ రాగానే భారీ సభ నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిసింది. 2001 జూన్ 21వ తేదీ కాకతీయ డిగ్రీ కాలేజీ మైదానంలో భారీ బహిరంగ సభ నిర్వహించారు. 2003 ఏప్రిల్ 26వ తేదీన సిద్దిపేట నుంచి వరంగల్ వరకు 100 కిలోమీటర్ల సైకిల్ ర్యాలీ తీశారు. 2003 ఏప్రిల్ 27వ తేదీన వరంగల్ జైత్రయాత్ర పేరిట భారీ బహిరంగ సభ నిర్వహించగా... మాజీ ప్రధానమంత్రి హెచ్డీ దేవెగౌడ, అప్పటి కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి అజిత్ సింగ్ హాజరయ్యారు. 2005 జులై 17వ తేదీన వరంగల్ లో భారీ బహిరంగ సభ నిర్వహించగా.. అప్పటి కేంద్రమంత్రి శరద్ పవార్ హాజరయ్యారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో ఆరుగురు టీఆర్ఎస్ మంత్రులు రాజీనామా చేసిన తర్వాత నిర్వహించిన మొదటి సభ ఇదే. అలాగే 2007 ఏప్రిల్ 27వ తేదీన తెలంగాణ విశ్వరూప మహాసభ పేరుతో టీఆర్ఎస్‌లో ఆరో వార్షికోత్సవం నిర్వహించారు. 2009 నవంబర్ 23వ తేదీన కాకతీయ విశ్వవిద్యాలయంలో విద్యార్థుల జేఏసీ బహిరంగ సభ నిర్వహించగా.. 14 విద్యార్థి సంఘాలతో సమావేశం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ సచ్చుడో, తెలంగాణ వచ్చుడో నినాదాన్ని ప్రకటించారు. 2010 డిసెంబర్ 16వ తేదీన తెలంగాణ మహా గర్జన పేరుతో నగరంలోని ప్రకాశ్ రెడ్డి పేటలో భారీ బహిరంగ సభ నిర్వహించగా.. స్వామి అగ్నివేశ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అయితే ఈ బహిరంగ సభ ఉద్యమ చరిత్రలోనే అతిపెద్ద బహిరంగ సభగా రికార్డు సాధించింది. 2017 ఏప్రిల్ 27వ తేదీన నగరంలోని ప్రకాశ్ రెడ్డి పేటలో పది లక్షల మందితో ప్రగతి నివేదన సభ పేరుతో భారీ బహిరంగ సభ నిర్వహించారు.

# మంత్రి హరీష్ పర్యటనలో ఉద్రిక్తత

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లో మంత్రి హరీష్ రావు పర్యటన లో ఉద్రిక్తత నెలకొంది. అబివృద్ధి శిలఫలాకలపై కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు పేరు లేకపోవడంతో రగడ ప్రారంభమయింది. దాంతో పోలీసులు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, యాంజల్ మున్సిపాలిటీ చైర్మన్, పార్టీ నాయకులను అరెస్ట్ చేసి ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ కి తరలించారు. వారంతా ఇబ్రహీంపట్నం పోలిస్ స్టేషన్ మెట్లపై కూర్చుని నిరసన వ్యక్తం చేసారు. హరీష్ రావు గో బ్యాంక్ అంటూ నినాదాలు చేసారు. అభివృద్ధి కార్యక్రమలకు వెళ్లకుండా యాంజల్ చైర్మన్ ను అరెస్ట్ చేయడం ఏంటి అంటూ... నిరసన వ్యక్తం చేసారు.

ప్రజా తపన
prajathapana.com
News that matters
శుక్రవారం 18 జులై 2023

# గుండెపోటుతో తొమ్మిదో తరగతి విద్యార్థి మృతి

**ఖమ్మం**

నగరం లోని ఎన్ఎస్పీ(నాగార్జున సాగర్ ప్రాజెక్టు) కాలనీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి మాదాసి రాజేశ్(16) గుండెపోటుతో మృతి చెందాడు.
ఉదయం పాఠశాలకు వచ్చిన తర్వాత కొద్ది సేపటికే గుండె నొప్పి వస్తుందని చెప్పడంతో వెంటనే అప్రమత్తమైన ఉపాధ్యాయులు అతని తండ్రి శంకర్ కు సమాచారం ఇచ్చి ఆసుపత్రికి తరలించారు.
రాజేష్ గుండె కు చిన్న రంధ్రం ఉండటంతో తల్లిదండ్రులు పలు ఆసుపత్రులు తిరిగి లక్షలు ఖర్చు చేసి చికిత్స చేయిస్తున్నారు. తండ్రి నగరం లోని సీఆర్ టవర్స్ లో వాచ్మెన్ గా పని చేస్తు న్నారు. తల్లి ఇండ్లలో పని చేస్తుంది. బతుకు తెరువు కోసం వరంగల్ జిల్లా నుండి 15 సంత్సరాల క్రితం ఖమ్మం వచ్చి వాచ్మెన్ గా పని చేసుకున్నామని ప్రభుత్వం మమ్మల్ని ఆదుకోవాలని అని రాజేష్ తల్లిదండ్రులు అంటున్నారు.

# బెంగళూరులో జీరో షాడో డే

**బెంగళూరు, ఆగస్టు 17:**

అంతరిక్ష ఔత్సాహికులు, పరిశోధకులకు జీరో షాడో డే అనేది ఒక ఆసక్తికరమైన అంశం. జీరో షాడో డే సాధారణంగా సంవత్సరానికి రెండు రోజులు వస్తుంది. ఆ రోజు మిట్ట మధ్యాహ్నం సమయంలో చాలా కొద్ది సేపు ఎండలో నిల్చుంటే నీడలు కనిపించవు. అంతరిక్ష ఔత్సాహికులు, విద్యార్థులు, పరిశోధకులకు జీరో షాడో డే అనేది ఒక ఆసక్తికరమైన అంశం. జీరో షాడో డే సాధారణంగా సంవత్సరానికి రెండు రోజులు వస్తుంది. ఆ రోజు మిట్ట మధ్యాహ్నం సమయంలో చాలా కొద్ది సేపు ఎండలో నిల్చుంటే నీడలు కనిపించవు. బెంగళూరు లో ఈ ఆగస్ట్ 18 న జీరో షాడో డే జరగనుంది.జీరో షాడే డే అంటే నీడలు కనిపించని రోజు అని అర్థం. సాధారణంగా ఏదైనా ఒక మనిషి, జంతువు, లేదా వస్తువుపై వెలుగు పడితే ఆ వెలుగుకు వ్యతిరేక దిశలో ఆ మనిషి, జంతువు, లేదా వస్తువు నీడ కనిపిస్తుంది. ఇది అత్యంత సాధారణ విషయం. కానీ, జీరో షాడో డే రోజు అలా కనిపించదు. అంటే, ఆ రోజంతా కాదు.. ఆ రోజు మిట్ట మధ్యాహ్నం సమయంలో చాలా కొద్ది సేపు ఎండలో నిల్చుంటే నీడలు కనిపించవు. అందుకు కారణమేంటంటే.. సూర్యకిరణాలు సరిగ్గా నిట్టనిలువున ప్రసరించడం వల్ల ఇలా జరుగుతుంది. భూగోళంపై కర్కట రేఖ, మకర రేఖల మధ్య, అంటే, 23.5-23.5 డిగ్రీల అక్షాంశాల మధ్య ఉన్న ప్రాంతాల మధ్య మిట్ట మధ్యాహ్నం 12 గంటల సమయంలో సూర్య కిరణాలు ఆయా ప్రాంతాలపై నిట్టనిలువుగా, సరిగ్గా నడి నెత్తిన పడినప్పుడు? ఆ ప్రాంతంలోని వస్తువుల నీడలు కనిపించవు. అయితే, ఇది చాలా కొద్ది సమయం మాత్రమే ఉంటుంది. ఇది ఆ రెండు అక్షాంశాల మధ్య ఉన్న ప్రాంతాలకు సంవత్సరంలో రెండు సార్లు జరుగుతుంది.
బెంగళూరులో అలా ఈ ఆగస్ట్ 18 న జరుగుతుంది. బెంగళూరు నగరంలో ఆగస్ట్ 18 మధ్యాహ్నం 12. 17 గంటల సమయంలో కొద్దిసేపు ఈ దృగ్విషయం గోచరిస్తుంది. ఏప్రిల్ 25న కూడా బెంగళూరు వాసులు ఈ జీరో షాడో డేను చూశారు. హైదరాబాద్ లో జీరో షాడో డే ఈ ఆగస్ట్ 3 వ తేదీన, అలాగే, మే 9వ తేదీన కూడా చోటు చేసుకుంది.

# ట్రాన్స్ జెండర్ గా మారిన అబ్బాయి...

## డబ్బులతో పరారీ

**విజయవాడ, ఆగస్టు 17**

వారిద్దరూ అబ్బాయిలే. కానీ ఇద్దరూ కాలేజీ రోజుల నుంచే ఒకరినొకరు ఇష్ట పడ్డారు. ప్రేమించుకున్నారు. కలిసి మూడేళ్ల పాటు సహజీవనం కూడా చేశారు. ఈక్రమంలోనే పెళ్లి చేసుకోవాలనుకున్నారు. అయితే అందులో అమ్మాయిలా ఫీలింగ్స్ ఉండే అబ్బాయి.. ట్రాన్స్ జెండర్ గా మారితేనే పెళ్లి సాధ్యం అవుతుందని మరో యువకుడు చెప్పాడు. ఇందుకు అతడు ఒప్పుకోగానే.. ఢిల్లీకి తీసుకెళ్లి ట్రాన్స్ జెండర్ గా మారేలా ఆపరేషన్ చేయించాడు. అందుకు అయిన ఖర్చు కూడా ట్రాన్స్ జెండర్ భరించింది. అయితే ఎలాగూ ఇద్దరం పెళ్లి చేసుకుంటామన్న నమ్మకంతో ట్రాన్స్ జెండర్ తన వద్ద ఉన్న 11 సవర్ల బంగారంతోపాటు 26 లక్షలతో యువకుడి పరార్ అతడికి ఇవ్వగా... వాటిని తీసుకొని సదరు యువకుడు పారిపోయాడు. కృష్ణా జిల్లా పెనమలూరుకు చెందిన ఆలోకం పవన్ కుమార్, విజయవాడ పరిధిలోని కృష్ణ లంకకు చెందిన ఈలి నాగేశ్వర రావు సుమారు ఆరేళ్ల కిందట కానూరు వీఆర్ సిద్దార్థ ఇంజినీరింగ్ కాలేజీలో కలిసి చదువుకున్నారు. ఆ సమయంలో ఇద్దరూ ఒకరినొకరు ఇష్టపడ్డారు. అది కాస్తా ప్రేమగా మారింది. దీంతో 2019లో అంటే చదువు పూర్తయిన తర్వాత ఇద్దరూ కృష్ణలంక సత్యంగారి హోటల్ సెంటర్ సమీపంలో ఓ ఇంటిని అద్దెకు తీసుకున్నారు. గృహ యజమానికి మగవారిగానే పరిచయం చేసుకొని సహజీవనం చేశారు. ట్యూషన్ పాయింట్ కూడా నిర్వహించారు. అయితే విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకు కూడా వారు మగవారిగానే తెలుసు. కొద్ది రోజుల తర్వాత ఇద్దరూ పెళ్లి చేసుకోవాలనుకున్నారు. ఈక్రమంలో నాగేశ్వర రావు.. పవన్ కుమార్ ను ఢిల్లీ తీసుకెళ్లి అవయవ మార్పిడి శస్త్ర చికిత్స చేయించాడు. అతడి పేరును భ్రమరాంబికగా కూడా మార్చాడు. అయితే ఈ ఆపరేషన్ కు సుమారు 11 లక్షల ఖర్చు అయింది. దీనంతటిని భ్రమరాంబికనే చెల్లించింది. ఎలాగూ తననే వివాహం చేసుకుంటాడన్న నమ్మకంతో భ్రమరాంబిక.. నాగేశ్వర రావుకు తన వద్ద ఉన్న 11 సవర్ల బంగారంతోపాటు 26 లక్షల రూపాయలను ఇచ్చింది. అయితే ట్రాన్స్ జెండర్ గా మారిన తర్వాత కూడా వీళ్లు చాలా కాలం పాటు కలిసే ఉన్నారు. కానీ ఆ తర్వాత అంటే గతేడాది డిసెంబర్ లో భ్రమరాంబికను ఇంటి నుంచి పంపించి వేశాడు. తన తల్లి విజయలక్ష్మితో కలిసి మంగళగిరి వెళ్లిపోయాడు. గత్యంతరం లేని స్థితిలో ఆమె పెనమలూరులోని తల్లిదండ్రుల వద్దకు వెళ్లిపోయింది. అయితే ఇటీవలే నాగేశ్వర రావు మంగళగిరిలో ఉన్నాడన్న సమాచారంతో అతడిపై ఫిర్యాదు చేసేందుకు ఇటీవల భ్రమరాంబిక మంగళగిరి పోలీసులను ఆశ్రయించింది. వ్యవహారం మొత్తం కృష్ణలంక కేంద్రంగా సాగినందున అక్కడ ఫిర్యాదు చేయాలని మంగళగిరి పోలీసులు సూచించారు. దీంతో భ్రమరాంబిక కృష్ణలంక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు నాగేశ్వరరావు, అతడి తల్లి విజయ లక్ష్మిపై ఈనెల 10వ తేదీన కేసు నమోదు అయింది. పోలీసులు దర్యాప్తు కూడా చేస్తున్నారు.

# మ్యూజియం పేరు మార్పుపై రాహుల్ ఆగ్రహం

**న్యూఢిల్లీ, ఆగస్టు 17**

భారత ప్రథమ ప్రధాన మంత్రి పండిట్ జవహార్ లాల్ నెహ్రూ వారసత్వాన్ని నాశనం చేయడమే బీజేపీ వారి లక్ష్యమని కాంగ్రెస్ అగ్రనేత ఎంపీ రాహుల్ గాంధీ మండిపడ్డారు. ఢిల్లీలోని నెహ్రూ మ్యూజియం పేరు మార్పుపై రాహుల్ ఘాటుగా స్పందించారు. నెహ్రూజీ తాను చేసిన పనులను బట్టే ప్రజల్లో గుర్తింపు తెచ్చుకున్నారని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం నెహ్రూ మెమోరియల్ మ్యూజియం అండ్ లైబ్రరీ (ఎన్ఎంఎంఎల్) పేరును ప్రధానమంత్రి మ్యూజియం అండ్ లైబ్రరీగా మార్చడంపై రాహుల్ గాంధీ గురువారం స్పందించారు. నెహ్రూజీ తాను చేసిన పనులతోనే ప్రజల్లో గుర్తింపు పొందారని.. కేవలం ఆయన పేరుతోనే కాదని రాహుల్ అన్నారు. ప్రధాని మోడీ నెహ్రూ వారసత్వాన్ని నాశనం చేయడం, నిరాకరించడమనే ఏకసూత్ర అజెండాతో ముందుకెళుతున్నారని మండిపడ్డారు. నెహ్రూ వారసత్వంపై ప్రభుత్వ దాడి, అణిచివేత కొనసాగినా నెహ్రూ ఘన వారసత్వం ఉనికిలో ఉంటుందని, రాబోయే తరాలకు నెహ్రూ స్ఫూర్తిదాయకంగా నిలుస్తారని స్పష్టం చేశారు.మాజీ ప్రధాని జవహర్లాల్ నెహ్రూ విషయంలో మోడీకి ఎన్నో భయాలు, అభద్రత వంటివి ఉన్నాయని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ ట్వీట్ చేశారు. మ్యూజియం పేరు నుంచి ఎన్ను తొలగించిన ప్రధాని మోడీ పీని చేర్చారని అన్నారు.

# ముందు పెళ్లి చేసుకొని... తర్వాత పోలీస్ స్టేషన్

**హైదరాబాద్, ఆగస్టు 17**

మొదటి భార్యకు తెలియకుండా రెండో పెళ్లి చేసుకున్నాడు. అంతటితో ఆగకుండా మొదటి భార్యను వేధింపులకు గురి చేశాడు. బాధితురాలు బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో నిత్యపెళ్లి కొడుకును అరెస్ట్ చేసి కటకటాల వెనుక వేశారు. ఎస్సై రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం..బంజారాహిల్స్లో నివాసం ఉంటోన్న ఓ యువతి (20) హోం ట్యూటర్గా పనిచేస్తుంది. ఈ క్రమంలో క్లాసికల్ డ్యాన్స్ నేర్చుకునేందుకు 2020లో యూసుఫ్గూడలోని ఓ డ్యాన్స్ అకాడమిలో శిక్షణ తీసుకొనేందుకు వెళ్లింది. అక్కడ యువతికి గాంధీ(23) అనే యూట్యూబర్తో పరిచయం ఏర్పడింది. పరిచయం కాస్తా ప్రేమగా మారి.. పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. ఇరువర్గాల పెద్దలు అంగీకరించి నిశ్చితార్థం చేయడంతో సహజీవనం చేస్తున్నారు. గాంధీకి రోజా అనే మరో యువతితో సంబంధం ఉందని సదరు యువతి అనుమానించింది. ఈ క్రమంలోనే ఇరు కుటుంబాల మధ్య మనస్పర్థలు రావడంతో గొడవలు పడి బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు అరెస్ట్ చేస్తారనే భయంతో మొదటి భార్యను ఒప్పించి బాధిత మహిళను రెండో వివాహం చేసుకోవడానికి అంగీకరించజేశాడు.ఆ తర్వాత రోజా, గాంధీ ఇద్దరు తాము మంచి స్నేహితులమని నమ్మబలికారు. దీంతో ఇరువర్గాల మధ్య రాజీ కుదిరగా మే 14న వివాహం జరిపించాలని నిర్ణయించుకున్నారు. రోజా దగ్గరుండి అన్ని బాధ్యతలను తీసుకొని పెద్దల సమక్షంలో వీరి వివాహం జరిపించింది. వివాహం జరిగిన కొన్నాళ్ల వరకు అంతా సజావుగానే ఉన్నా.. కొద్ది రోజులుగా గాంధీ ప్రవర్తనలో రెండో భార్యకు మార్పుకనిపించింది. క్రమంగా గాంధీ ఇంటికి ఆలస్యంగా రావడం, ప్రశ్నిస్తే కొట్టడం వంటివి చేయసాగాడు. అసలు విషయం ఆరా తీయగా గాంధీ, రోజా ఇద్దరు తమ పెళ్లికి కొద్ది రోజుల ముందే పెళ్లి చేసుకున్నట్లు రెండో భార్య తెలుసుకుంది. దీంతో మంగళవారం బంజారాహిల్స్ రోడ్ నంబరు 12 వద్ద తీవ్ర ఘర్షణ జరిగింది. రోజా మరికొంతమందిని వెంటబెట్టుకుని వచ్చి తనకూ న్యాయం చేయాలంటూ గొడవకు దిగింది. బంజారాహిల్స్ రోడ్ నంబర్ 12లోని తన ఇంట్లో బాధితురాలు వేదనతో ఉండగా.. రోజా అక్కడికి వచ్చింది. తనకు న్యాయం చేయాలంటూ స్నేహితులు సుజీ, సంజీవ్, విజయ్, అనంత, జెస్సికాతో గొడవకు దిగింది. ఆ సమయంలో గాంధీ ఇంట్లో లేడు. దీంతో బాధిత యువతి రోజా, గాంధీలపై బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు గాంధీ, రోజాలపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. రోజాతో ముందే పెళ్లైన గాంధీని మళ్లీ మరొక అమ్మాయితో ఎందుకు పెళ్ళి చేసింది అనేది ఇప్పటి వరకు గుట్టు విప్పలేదు. అయితే బాధిత యువతి మాత్రం వీరిద్దరు స్నేహితులు అంటూ ముందే పెళ్లి చేసుకుని ఏమీ ఎరగనట్టు నటించి నాతో పెళ్లి చేశారంటూ వాపోయింది. మొదటి భార్యను తన ముందే పెట్టుకుని మళ్లీ తనని పెళ్లి చేసుకున్న గాంధీని కఠినంగా శిక్షించాలంటూ కోరింది. అయితే ఇన్ని రోజులు రాజా కూడా పెళ్ళి విషయం ఎందుకు దాచి పెట్టింది? తనతో ఎందుకు మళ్లీ తన భర్తను ఇచ్చి పెళ్లి చేసింది అనేది ప్రశ్నగా మారింది. ఇది డబ్బుకోసమా? లేక పెద్దలు ఒప్పుకోకపోవడంతో ఇలా ఇద్దరు ప్రవర్తించారా? అనే కోణంలో పోలీసులు విచారణ చేపట్టారు. ఇక్కడ మరో ట్విస్ట్ ఏంటంటే రోజా ఏమో మొదటి భార్య అయ్యింది. అందరి ముందు తాళి కట్టించుకున్న యువతి రెండో భార్య అయ్యింది. కాగా.. రెండో భార్య పెట్టిన కేసు చెల్లదంటూ పోలీసులు చెబుతున్నారు. అయితే రోజా, గాంధీ పై బాధిత యువతి పెట్టిన కేసుపై అధికారులు మాత్రం దర్యాప్తు అయితే చేస్తున్నారు.

# మేరి మాటి, మేరా దేశ్ కార్యక్రమంలో కేంద్రమంత్రులు..

**భువనేశ్వర్, ఆగస్టు 17**

ఆజాదీ కా అమృత్ మహోత్సవ్లో భాగంగా 77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని దేశం కోసం ప్రాణత్యాగం చేసిన వీరులను గౌరవించుకోవడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ.. మేరీ మాటి.. మేరా దేశ్ (నా మట్టి.. నా దేశం) ప్రత్యేక ప్రచార కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమం ఆగస్టు 9 నుంచి 30 వరకు కొనసాగనుంది. మేరీ మాటీ మేరా దేశ్ కార్యక్రమంలో భాగంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ మొక్కలు నాటి 'పంచ్ ప్రాణ్ ప్రతిజ్ఞ' చేశారు. గురువారం ఒడిశాలోని పూరీలో పర్యటించిన కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, ధర్మేంద్ర ప్రధాన్, బీజేపీ నేత సంబిత్ పాత్ర మేరీ మాటీ మేరా దేశ్ కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటి 'పంచ్ ప్రాణ్ ప్రతిజ్ఞ' చేశారు. అంతకుముందు ఆర్థిక మంత్రి, విద్యాశాఖ మంత్రి పూరి జగన్నాథ ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. జగన్నాథుడి దర్శనానంతరం ప్రముఖ ఇసుక కళాకారుడు సుదర్శన్ పట్నాయక్ రూపొందించిన సైకత శిల్పాన్ని నిర్మలా సీతారామన్, ధర్మేంద్ర ప్రధాన్ సందర్శించారు. సుదర్శన్ మేరీ మాటీ మేరా దేశ్ అంశంపై ఒక కళాఖండాన్ని సిద్ధం చేశారు. 'మేరి మాటి, మేరా దేశ్' కార్యక్రమం కింద 'పంచప్రాన్ ప్రతిజ్ఞ' కార్యక్రమంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ.. విదేశీయుల బానిసత్వంలో మనలో నాటుకున్న మనస్తత్వాన్ని తొలగించడం చాలా అవసరమన్నారు. అప్పుడే 2047 నాటికి భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా మారుతుందని.. ప్రపంచం గర్వపడే రూపొందుతుందని తెలిపారు.ఈ ప్రచారం కింద దేశ వ్యాప్తంగా వీర జవాన్ల జ్ఞాపకార్థంగా పలు కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఇది ఆగస్టు 16 నుంచి ప్రారంభమై.. ముగింపు వేడుక 30 ఆగస్టున న్యూఢిల్లీలోని కద్వాతి పాత్లో ప్రముఖుల సమక్షంలో జరగనుంది. ఈ కార్యక్రమంలో దేశపౌరులందరినీ భాగస్వామ్యం చేసేలా కేంద్రం వెబ్సైట్ ను కూడా ప్రారంభించింది. దీనిలో చేసిన కార్యక్రమాల సెల్ఫీలను అప్లోడ్ చేయవచ్చు.జులై 30వ తేదీన జరిగిన మన్ కీ బాత్ కార్యక్రమంలో.. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్లో భాగంగా 77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని దేశం కోసం ప్రాణత్యాగం చేసిన వీర స్వాతంత్ర్య సమరయోధులు, వీర జవాన్లను గౌరవించుకోవడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ.. మేరీ మాటీ మేరా దేశ్ (నా మట్టి.. నా దేశం) ప్రత్యేక ప్రచార కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అమరవీరుల జ్ఞాపకార్థం దేశవ్యాప్తంగా ప్రతి గ్రామ పంచాయతీలో స్మారకాలు ఏర్పాటు చేయనున్నట్లు ప్రధాని మోడీ వెల్లడించారు. ఈ ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా అమృత్ కలశ్ యాత్ర చేపట్టనున్నామని.. దేశమంతటా వివిధ ప్రాంతాల నుంచి 7,500 కలశాల్లో పవిత్ర మట్టిని, దాంతో పాటు మొక్కలను సేకరించి.. వాటిని దేశ రాజధాని ఢిల్లీకి తీసుకురానున్నారు.

# ఏపీ పీసీసీ అధ్యక్షురాలిగా షర్మిల ఖరారు ?

**ఇకపై ఏపీ నుండే తన రాజకీయ ప్రస్థానం మొదలు**

**కర్ణాటక నుండి రాజ్యసభకు షర్మిల**

**అమరావతి**

ఏపీ పీసీసీ అధ్యక్షురాలిగా షర్మిలను ఖరారు చేసినట్లు తెలిసింది. కాంగ్రెస్ అధిష్టానం సూచించినట్లే షర్మిల తన పార్టీని విలీనం చేయడంతో పాటు ఇకపై ఏపీ నుండే తన రాజకీయ ప్రస్థానం మొదలు పెట్టేందుకు సిద్దమైనట్లు చెప్తున్నారు. ఇప్పటికే ఈ మేరకు చర్చలు కూడా పూర్తి కాగా ఇప్పుడు షర్మిల గ్రీన్ సిగ్నల్ తో ఈ విలీనం కథ సుఖాంతం కాబోతున్నట్లు సమాచారం. వైఎస్ఆర్టీపీ అధ్యక్షురాలు షర్మిల తన పార్టీని కాంగ్రెస్ లో విలీనం చేసేందుకు సిద్దమయ్యారా అంటే నిన్న మొన్నటి వరకూ ఏవేవో ఊహాగానాలు వినిపించాయి. షర్మిల పార్టీ విలీనానికి సిద్ధమే కానీ ఆమె రాజకీయాలు తెలంగాణలోనే ఉండాలని పట్టుబడుతున్నారని, తెలంగాణ కాంగ్రెస్ నేతలు ఆమె రాకను వ్యతిరేకిస్తున్నారని,దీంతో కాంగ్రెస్ అధిష్టానం కూడా ఆమెను ఏపీకి వెళ్లాలని పట్టుబడుతున్నట్లు ప్రచారం జరిగింది. అయితే,ఇప్పుడు వైఎస్ఆర్టీపీ,కాంగ్రెస్ వర్గాల నుండి అందుతున్న విశ్వసనీయ సమాచారం ప్రకారం షర్మిల షాకింగ్ నిర్ణయం తీసుకున్నారని తెలుస్తుంది. అన్నీ అనుకున్నట్లు జరిగితే ఈ వారం లేదా ఈ నెలాఖరున ఈ విలీనం కార్యక్రమం పూర్తి చేయనున్నట్లు లోటస్ పాండ్ వర్గాల సమాచారం. నిజానికి ముందుగా ఆగస్టు 12న దీనికి ముహూర్తం పెట్టుకున్నా షర్మిల నిర్ణయం ఆలస్యం కావడంతో ఆ ముహూర్తానికి ఇది అమలు కాలేదు.అయితే,ఇప్పుడు ఈ స్థానంలో మరో ముహూర్తం కోసం చూస్తున్నారట. ఇప్పటికే కాంగ్రెస్లో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ విలీనానికి సంబంధించి అన్ని చర్చలు పూర్తి కాగా విలీనం వలన ఆమెకి చేకూరే ప్రయోజనాలపై కూడా చర్చలు పూర్తి అయ్యాయని తెలిసింది. షర్మిలను కర్ణాటక నుండి రాజ్యసభకు పంపడంతో పాటు ఏపీ పీసీసీ అధ్యక్షురాలిగా ప్రకటించనున్నట్లు తెలుస్తుంది. షర్మిల ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఎంపికైన అనంతరం ఇద్దరు పాత కాంగ్రెస్ నేతలను మళ్ళీ పార్టీలోకి తీసుకొచ్చి షర్మిల మైలేజీ పెంచే ప్రణాళిక కూడా ఒకటి కాంగ్రెస్ సిద్ధం చేసుకుంటున్నట్లు తెలుస్తుంది.

# హౌస్ టు హౌస్ సర్వే సక్రమంగా చేయండి

**అల్లూరి**



ఓటర్ల జాబితా కు సంబంధించి హౌస్ టు హౌస్ సర్వే సక్రమంగా నిర్వహించాలని జిల్లాకలెక్టర్ సుమిత్ కుమార్ స్పష్టం చేసారు. గురువారం కలెక్టరేట్ నుండి మండల స్థాయి వీడియో సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, 18, 19 సంవత్సరాల వయసు గల వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని, వారిని ఓటరుగా నమోదు చేయటానికి ఫారం-6 వినియోగించాలని ఆదేశించారు. ఆదేవిదంగా తొలగింపులకు సంబంధించి ఫారం -7 జతచేసి పూర్తి వివరాలు, ప్రూఫ్ లతో సహా విచారణ జరపాలని సూచించారు. సవరణలకు సంబంధించి పారం -8 వినియోగించాలన్నారు. అందులో భాగంగా ఒకే ఇంటిలో పది మంది కన్నా ఎక్కువ ఓటర్లు ఉన్నా, ఇంటి నెంబర్ లేకుండా ఉన్న వాటిపై ప్రత్యెఅ దృష్టి పెట్టి సవరణలు జరపాలన్నారు.
మూడు వేల మెట్రిక టన్నుల సామర్థ్యం గల గోదాముల నిర్మాణానికి స్థల సేకరణ కొరకు తహసిల్దార్లు దృష్టి సారించాలన్నారు. జగనన్నకు చెబుదాం గ్రీవేన్సేస్ పై సకాలంలో స్పందించాలని, కోర్టు కేసులపై కూడా సకాలంలో స్పందించి త్వరితగతిన కౌంటర్లు దాఖలు చేయాలని ఆదేశించారు. వివిధ ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలకు, క్యాంపు కార్యాలయాలకు సనీబందించిన భూముల అలీనేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని తహసిల్దార్లు, సబ్ కలెక్టర్లను ఆదేశించారు.
సంయుక్త కలెక్టర్ జే. శివ శ్రీనివాసు మాట్లాడుతూ, 2000 జనవరి ఒకటి నుండి నేటి వరకు తొలగించిన ఓటర్ల జాబితా పై ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పునః సమీక్ష జరపాలని సూచించారు. తగిన ఆధారాలు జత చేసి మాత్రమె తొలగించాలన్నారు. అటువంటి కేసులు సుమారు 24 వేలు ఉన్నాయని వాటిని పునః సమీక్షించాలని ఆదేశించారు. జీరో డోర్ నంబర్లతో 13 వేల పైగా ఉన్న ఓటర్ల సవరణ జరగాలన్నారు. 18, 19, సంవత్సరాల వయసు గల ఓటర్లు 3 శాతం ఉండాల్సి ఉండగా అది 1.25 శాతం మాత్రమె ఉందని అందుకు కాలేజీ యువత పై ప్రత్యేక దృష్టి సారించి ఓటరు నమోదు చేయించాలని ఆదేశించారు. ఈ వీడియో సమావేశంలో డి.ఆర్.ఓ పి. అంబేద్కర్, ఎలక్షన్ ఉప తహసీల్దార్లు తదితరులు, మండలాల నుండి తహసిల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# దండగర్ర హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ

**తాడేపల్లిగూడెం**

ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఫారెస్ట్రీ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ మరియు ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫారెస్ట్ జెనెటిక్స్ అండ్ ట్రీ బ్రీడింగ్ సంస్థలు 'పర్యావరణ సమాచారం, అవగాహన, సామర్థ్యం పెంపుదల మరియు జీవనోపాధి' అనే అంశంపై జాతీయస్థాయిలో నివహించిన ఆన్లైన్ డ్రాయింగ్ పోటీల్లో స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, దండగర్ర విద్యార్థినులు వీరమళ్ళ జ్యోతి వైష్ణవి (9వ తరగతి) మరియు బందిల హేమ తేజశ్రీ (10వ తరగతి) ప్రశంసా పత్రాలు అందుకున్నారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు



హెచ్.చంద్రశేఖర్ తెలియజేసారు.ఈ పోటీలు గత నెలలో దేశవ్యాప్తంగా ఆన్లైన్లో నిర్వహిం చబడ్డాయి.


# వందకు పైగా థియేటర్లలో రీ రిలీజవుతోన్న 'రఘువరన్ బీటెక్'



జాతీయ పురస్కార గ్రహీత ధనుష్ కథానాయకుడిగా నటించిన చిత్రం 'రఘువరన్ బీటెక్'. శ్రీ స్రవంతి మూవీస్ పతాకంపై ప్రముఖ నిర్మాత 'స్రవంతి' రవికిశోర్ తెలుగులో విడుదల చేశారు. జనవరి 1, 2015లో విడుదలైన ఈ సినిమా సంచలన విజయం సాధించింది. తమిళంలో జులై 18, 2014లోనే 'వేలై ఇళ్ళ పట్టదారి' విడుదలైంది. విద్యార్థుల నేపథ్యంలో తెరకెక్కిన ఈ సినిమా, ఆ కాన్సెప్ట్ నచ్చడంతో 'స్రవంతి' రవికిశోర్ తెలుగులో విడుదల చేశారు. తెలుగు ప్రేక్షకులకూ సినిమా నచ్చడమే కాదు, ధనుష్ కంటూ మార్కెట్ క్రియేట్ అయ్యింది. ఇప్పుడీ సినిమాను శుక్రవారం (ఆగస్టు 18న) రీ రిలీజ్ చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ... రెండు తెలుగు రాష్ట్రాల్లో వందకు పైగా థియేటర్లలో విడుదల చేస్తున్నారు. ఆంధ్ర, సీడెడ్, నైజాం... ప్రతి ఏరియాలో బుకింగ్స్ ఓపెన్ చేయడమే ఆలస్యం హౌస్ ఫుల్స్ అవుతున్నాయి.


'రఘువరన్ బీటెక్' రీ రిలీజ్ సందర్భంగా 'స్రవంతి' రవికిశోర్ మాట్లాడుతూ "కొన్ని సినిమాలను ఎవర్ గ్రీన్ మూవీస్ అంటుంటాం. అటువంటి చిత్రమే 'రఘువరన్ బీటెక్'. ప్రతి తరంలోని విద్యార్థులకు కనెక్ట్ అయ్యే చిత్రమిది. స్టూడెంట్స్, వాళ్ళ ఫ్యూచర్ ప్లాన్స్, కెరీర్ స్ట్రగుల్స్ గురించి బాగా డిస్కస్ చేశారు. ప్రముఖ దర్శకుడు కిశోర్ తిరుమల తెలుగు డైలాగ్స్ రాశారు. డబ్బింగ్ డైలాగ్స్ తరహాలో కాకుండా ఆయన రాసిన మాటలన్నీ ఒరిజినల్ సినిమాకు రాసినట్టు రాశారు. ధనుష్ అయితే పాత్రలో జీవించారు. ఆయనలో చాలా మంది విద్యార్థులు తమను తాము చూసుకున్నారు. అడ్వాన్స్ బుకింగ్స్ చూస్తుంటే ఇప్పటికీ చూసుకుంటున్నారని అనిపిస్తోంది. ప్రజెంట్ టాప్ మ్యూజిక్ డైరెక్టర్లలో ఒకరైన అనిరుధ్ కెరీర్ స్టార్టింగ్‌లో చేసిన సినిమాల్లో ఇదీ ఒకటి. ఎక్స్‌ట్రాడినరీ సాంగ్స్ అందించారు. రీ రికార్డింగ్ కూడా అద్భుతంగా ఉంది. తెలుగులో అనిరుధ్ ఫస్ట్ హిట్ ఇది. ఈ సినిమా తర్వాత ఫ్యాన్ ఫాలోయింగ్ పెరిగింది" అని అన్నారు.

ధనుష్ సరసన అమలాపాల్ కథానాయికగా నటించిన ఈ సినిమాలో సురభి కీలక పాత్రధారి. హీరో తల్లిదండ్రులుగా శరణ్య, సముద్రఖని నటించారు. వివేక్, హృషికేశ్, అమితాష్ ప్రధాన్ ఇతర తారాగణం. వేల్ రాజ్ దర్శకత్వం వహించారు.









Printed, Published & Owned by K.Umadevi And Printed at Varadhi Publications,D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh.Published at D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh. EDITOR :K.Umadevi ,
e mail ID : b.nagaseshu47@gmail.com cell No:9985509053 RNI/APTEL/2021/80950